




www.aksharamtelugudaily.com    RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం    తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 08TH MAY 2026    EDITOR : SHAIK YACOOB PASHA    PAGES : 12    VOLUME : 09    ISSUE : 51    COST : 3\-    KHAMMAM, TELANGANA

శుక్రవారం 08 మే 2026    ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా    పేజీలు : 12    సంపుటి : 09    సంచిక : 51    వెల : రూ.3/-    ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పొన్నంకు మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు

న్యూఢిల్లీ,మే7 తెలంగాణ రవాణా శాఖ పనితీరును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్రమంత్రి అభినందనలు తెలి పారు. మంత్రి పొన్న ప్రభాకర్‌ని ప్రశంసిస్తూ నితిన్ గడ్గరీ గురువారం లేఖ రాశారు. చెక్‌పోస్టుల రద్దు నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. వాహన్ సమీకరణపై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ప్రశంసించారు. రోడ్డు భద్రత చర్యల్లో తెలంగాణ ముందంజలో ఉందని కొనియాడారు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణపై ప్రశంసలు కురిపిం చారు. ప్రజా అవగాహన కార్యక్రమాలు అభినందనీ యమని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,మే 7 అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని

➤ మిగతా 2వ పేజిలో..



### పదేళ్ల బిఆర్ఎస్ కన్నా
## రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పన రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్గానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

హనుమకొండ,మే7 బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున

➤ మిగతా 2వ పేజిలో..

### ముగ్గురి ప్రాణాలు తీసిన
## ఈత సరదా

**హల్దీ వాగులో మునిగి ముగ్గురు యువకుల దుర్మరణం**

సిద్దిపేట,మే7 సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) అనే ముగ్గురు స్నేహితులు బుధవారం నాడు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరయ్యారు. వివాహ వేడుక అనంతరం, గురువారం ఉదయం తిరుగు ప్రయాణంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం సమీపంలోని హల్దీ వాగు వద్దకు చేరుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. సరదాగా వాగులో ఈత కొట్టాలని నిర్ణయించు కున్నారు. వాగులోకి దిగిన ఈ ముగ్గురు స్నేహితులకు నీటి లోతుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గల్లంతైన యువకుల కోసం స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పోలీసులు మరియు గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులంతా ఒకే వయసు వారు (27 ఏళ్లు) కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే ఊరికి

➤ మిగతా 2వ పేజిలో..

## రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

- ప్రజాతీర్పును గౌరవించకపోవడం అవమానం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు



హైదరాబాద్,మే7 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తు న్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని

➤ మిగతా 2వ పేజిలో..



## ఉగ్రవాదానికి భారత్ గట్టి సమాధానం ఇస్తుంది : ప్రధాని మోదీ

- ఆపరేషన్ సిందూర్‌కు ఏడాది పూర్తి
- సైనిక దళాల సేవలను కొనియాడిన ప్రధాని
- దేశ భద్రత విషయంలో రాజీ లేదని స్పష్టం

2

# మద్దతు లేఖలే అసలు సమస్య

- మెజార్టీ కోసం ప్రయత్నించని విజయ్
- గతంలోనూ అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- గవర్నర్ల విచక్షణ మేరకు నిర్ణయాలు



చెన్నై,మే7 తమిళనాట రాజకీయ అనిశ్చితి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరిం చినప్పటికీ.. స్పష్టమైన మెజార్టీ లేక తిప్పలు పడుతోంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. అయితే, గతంలోనూ పలు రాష్ట్రాల్లో హంగ్ వచ్చినప్పుడు. గవర్నర్ ఆదేశాలతో మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పడిన సందర్భాలున్నాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రిని నియమించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే.. గవర్నర్ తన విచక్షణ మేరకు వ్యవహరించి సరైన అభ్యర్థిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. అలా గత దశాబ్దంన్నర కాలంలో ఐదు రాష్ట్రాల్లో ఇలాంటి మైనార్టీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నదంటే మహారాష్ట్రలోనే..! 2019లో దాదాపు 34 రోజుల పాటు అక్కడ హైడ్రామా నడిచింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై వచ్చిన విభేదాల కారణంగా దశాబ్దాల నాటి భాజపా-శివసేన కూటమి విచ్ఛిన్నమైంది. అనంతరం అప్పటి అవిభజిత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్.. తన చిన్నాన్న శరద్ పవార్‌తో విభేదించి భాజపాతో చేతులు కలిపారు. అజిత్ వర్గం మద్దతు తీసుకుని ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్ ముందుకొచ్చారు. గవర్నర్ ఇందుకు సమ్మతిం చడంతో ఆ ఏడాది నవంబరు 23న ఫడణవీస్ సీఎంగా.. అజిత్ డిప్యూటీగా ప్రమాణం చేశారు. కానీ, ఈ ప్రభుత్వం మూడు రోజులకే కుప్పకూలింది. వ్యక్తిగత కారణాలతో భాజపాకు గుడ్‌బై చెప్పిన అజిత్ పవార్.. తిరిగి శరద్ పవార్ వద్దకు చేరుకున్నారు. అనంతరం అనూహ్యంగా కాంగ్రెస్, నాటి అవిభజిత శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కలిసి 'మహా వికాస్ అఘాడీ'గా ఏర్పడ్డాయి. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో ఈ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. 288 శాసనసభ స్థానాలున్న ఆ ఎన్నికల్లో భాజపాకు 105, శివసేనకు 56, ఎన్సీపీకి 54, కాంగ్రెస్‌కు 44 సీట్లు వచ్చాయి. 2018లో దక్షిణాది

➤ మిగతా 2వ పేజిలో..



## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

- మూడు రోజుల పాటు వానలు కురిసే అవకాశం
- ద్రోణి ప్రభావంతో తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- ఉరుములు, ఈదురుగాలులపై వాతావరణ శాఖ హెచ్చరిక

2

## పదేళ్ల బిఆర్ఎస్ కన్నా

# రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

➤ మొదటి పేజీ తరువాయి

రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమానపరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమాఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణమాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబంధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

## ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

చెందిన ముగ్గురు యువకులు, అందులోనూ ప్రాణ స్నేహితులు ఇలా ఒకేసారి మృతి చెందడంతో నర్సాపూర్‌లో విషాదం నెలకొంది. పెళ్లికి వెళ్లి వస్తామని చెప్పిన కొడుకులు శవాలై రావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జలాశయాలు, వాగుల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రాణాంతకమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్, మే 07 తెలుగు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఊరటనిచ్చే సమాచారం వెల్లడించింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ వాతావరణ మార్పుల ప్రభావంతో గత కొన్ని రోజులుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. వాతావరణం చల్లబడడంతో ప్రజలకు కొంత ఉపశమనం లభించే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెట్ల కింద నిలబడకుండా, అవసరం లేకుండా బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని తెలిపింది. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కోతకు వచ్చిన పంటలను భద్రపరుచుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది.

## గతానుభవాలను గవర్నర్ గుర్తించాలి

### విజయ్‌కు ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలి

### తమిళ నటుడు విశాల్ వ్యాఖ్యలు

చెన్నై,మే7 ప్రస్తుతం తమిళనాడులో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై నటుడు విశాల్ స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. 2017–18లో గోవా, మణిపూర్, మేఘాలయ, కర్ణాటకలో జరిగిన పరిణామాలను విశాల్ గుర్తు చేశారు. అప్పట్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి, తర్వాత అసెంబ్లీలో ఎ÷–లోర్ టెస్ట్ నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా టీవీకే అధినేత విజయ్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని విశాల్ డిమాండ్ చేశారు.

ప్రస్తుతం తమిళనాడులో 233 మంది ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉందని, ఇలాంటి సమయంలో గవర్నర్ పాలన కాదని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే కావాలని విశాల్ ట్వీట్‌లో పేర్కొన్నారు. టీవీకే పార్టీకి దాదాపు మెజారిటీ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వడంలో గవర్నర్ ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని విశాల్ ప్రశ్నించారు. ప్రజల తీర్పుకు గౌరవం ఎక్కడ? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కులు రాజకీయ నాయకులకు మాత్రమే కాదని, ప్రజలకు కూడా తెలుసని విశాల్ అన్నారు. విజయ్ తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని, తాను కూడా అదే కోరుకుంటున్నానంటూ విశాల్ తన మద్దతు ప్రకటించారు.

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

➤ మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లా÷–జగ్గ÷స్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లా÷–జగ్గ÷స్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు.. కుట్ర రాజకీయాల్లో భాగమే అంటూ గవర్నర్ తీరును ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఎండగట్టారు. విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోందని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని ఈ సందర్భంగా గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు.కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే.. వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి.. దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## మహానాడు కన్వీనర్‌గా లోకేశ్



అమరావతి,మే 7 శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు–2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది. ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. 21 కమిటీల వివరాలు

## తమిళనాట మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

### ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన ఎఐడిఎంకె

### అద్భుతం జరగోతోందన్న ఎఐడిఎంకె నేత అన్బళగన్

చెన్నై,మే7 తమిళనాడు రాజకీయ వేదికపై మళ్ళీ 'రిసార్టు రాజకీయాలు' వేడెక్కాయి. గత కొద్దిరోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, ఎఐడిఎంకె త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్బళగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక 'అద్భుతం' జరగబోతోందని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అన్బళగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మాకు ప్రస్తుతం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తోంది. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా ఇతర పక్షాల మద్దతు కూడా మాకు లభించబోతోంది' అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు దిశగా పావులు కదుపుతున్న ఎఐడిఎంకె, తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. సీనియర్ నేతల పర్యవేక్షణలో సుమారు 27 మంది ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని ఒక ప్రైవేట్ రిసార్టుకు చేరుకున్నారు. సీవీ షణ్ముగం నేతృత్వంలో మిగతా ఎమ్మెల్యేలను మరొక రహస్య ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. తమ ఎమ్మెల్యేలపై ఒత్తిడి రాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అన్బళగన్ చెప్పిన ఆ 'అద్భుతం' ఏ రూపంలో ఉండబోతోంది? అనేది హాట్ టాపిక్ గా ఉంది.

# మద్దతు లేఖలే అసలు సమస్య

రాష్ట్రం కర్ణాటకలోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో మొత్తం 222 శాసనసభ స్థానాలుండగా.. ఆ ఎన్నికల్లో భాజపా 104 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్‌కు 80, జేడీఎస్‌కు 37 సీట్లు దక్కాయి. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 113 సీట్ల మెజార్టీ మార్క్ ఎవరికీ రాలేదు. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ నాటి గవర్నర్ వాజూభాయ్ వాలా.. భాజపా నేత యడియూరప్పను ఆహ్వానించారు. ఫలితంగా ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో బలపరీక్ష అనివార్యమైంది. భాజపాకు సంఖ్యాబలం లేకపోవడంతో విశ్వాసపరీక్షకు వెళ్లకుండానే మూడు రోజులకే యడియూరప్ప ప్రభుత్వం కూలిపోయింది. అనంతరం కాంగ్రెస్, జేడీఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. గోవాలో 40 శాసనసభ స్థానాలుండగా.. 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. కాంగ్రెస్ 17, భాజపా 13 సీట్లు గెలుచుకున్నాయి. అతిపెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానిస్తారని అంతా భావించారు. అయితే, అనూహ్యంగా నాటి గవర్నర్ మృదులా సిన్హా.. భాజపా నేత మనోహర్ పారికర్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిర్వహించగా.. చిన్న పార్టీల మద్దతుతో నాడు భాజపా సర్కారు గట్టెక్కింది. అదే ఏడాది (2017) మణిపుర్‌లో ఇదే తరహా పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ 28, భాజపా 22 సీట్లు గెలుచుకున్నాయి. ఆ సమయంలో చకచకా పావులు కదిపిన భాజపా.. చిన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడింది. మెజార్టీ చూపించడంతో నాటి గవర్నర్ నజ్మా హెప్తుల్లా ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించారు. దీంతో బీరేన్ సింగ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. మణిపుర్‌లో మొత్తం 60 శాసనసభ స్థానాలున్నాయి.

దేశ రాజధాని దిల్లీలో 70 శాసనసభ స్థానాలుండగా.. 2013లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. 31 సీట్లతో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 28, కాంగ్రెస్‌కు 8 సీట్లు దక్కాయి. నాడు సంఖ్యాబలం లేకపోవడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు భాజపా ముందుకు రాలేదు. ఆ తర్వాత గవర్నర్.. ఆమ్ ఆద్మీ పార్టీని ఆహ్వానించారు. దీంతో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో మైనార్టీ ప్రభుత్వం ఏర్పాటైంది. నాడు ఆయనకు కాంగ్రెస్ వెలుపలి మద్దతు ప్రకటించింది. అయితే, ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు నిలవలేదు. 49 రోజుల తర్వాత కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో దిల్లీలో రాష్ట్రపతి పాలన ఏర్పడింది. ఆ తర్వాత 2015లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా.. ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది.

## ఉగ్రవాదానికి భారత్ గట్టి సమాధానం ఇస్తుంది : ప్రధాని మోదీ

దేశ భద్రత విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడదని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాద శక్తులు దేశాన్ని భయపెట్టాలని ప్రయత్నించిన ప్రతీసారి భారత సైన్యం తగిన సమాధానం ఇస్తోందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ఏడాది పూర్తైన సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత సాయుధ దళాల ధైర్యసాహసాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పహల్గామ్‌లో అమాయక భారతీయులపై జరిగిన దాడి దేశాన్ని తీవ్రంగా కలచివేసిందని మోదీ పేర్కొన్నారు. ఆ ఘటన తర్వాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద శక్తులకు గట్టి హెచ్చరికగా నిలిచిందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సైనికులు అసాధారణ ధైర్యం, కచ్చితత్వం, వ్యూహాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. దేశ ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న జవాన్లకు ప్రతి భారతీయుడు రుణపడి ఉంటాడని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ భారత్ సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అన్నారు. భూసేన, నౌకాదళం, వైమానిక దళం సమన్వయంతో ఈ ఆపరేషన్ విజయవంతమైందని చెప్పారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడేందుకు సైనికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. దేశ భద్రత కోసం తమ జీవితాలను అంకితం చేసిన వీర జవాన్ల త్యాగాలను ఎప్పటికీ మరవలేమని అన్నారు. స్వదేశీ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం వల్లే భారత సైన్యం మరింత శక్తివంతంగా మారుతోందని ప్రధాని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విధానాలతో రక్షణ రంగంలో స్వయం సమృద్ధి పెరుగుతోందని చెప్పారు. దేశీయంగా తయారవుతున్న ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల భారత సైనిక దళాల సామర్థ్యం మరింత పెరిగిందని వెల్లడించారు. ప్రపంచ దేశాలు కూడా ఇప్పుడు భారత్ రక్షణ రంగాన్ని గౌరవంతో చూస్తున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. దేశంపై దాడి చేసే శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. భారత భూభాగం, ప్రజల భద్రతకు ముప్పు కలిగించే శక్తులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. సైనిక దళాలకు గౌరవ సూచకంగా ప్రజలు తమ సామాజిక మాధ్యమాల ఖాతాల్లో ప్రత్యేక చిత్రాలను ప్రదర్శించాలని ప్రధాని సూచించారు. సైనికుల త్యాగాల వల్లే దేశ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. యువత దేశభక్తి భావనతో ముందుకు రావాలని, దేశ రక్షణలో తమ వంతు బాధ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా, ఈ నెల 10న బెంగళూరులో జరిగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. అక్కడ నిర్మించిన ప్రత్యేక ధ్యాన మందిరాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఆధ్యాత్మిక గురువులు, ప్రముఖులు హాజరయ్యే అవకాశముంది.

## తమిళనాట కొనసాగుతున్న ఉత్కంఠ

గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ

మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్

టివికె పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి

చెన్నై,మే7 తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు.

## పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

- ఖబడ్దార్ మండలబీజేపీ అధ్యక్షులుశ్రీ రామోజు శ్రీనివాస్.



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 07 / అక్షరం న్యూస్ – :
కేంద్ర మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిచేసిన వ్యాఖ్యలను బీజేపీ మండల అధ్యక్షులుతీవ్రంగా ఖండించారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోనిముల్కనూర్ లో గురువారంమండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ బండి సంజయ్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజల కోసం పోరాడిన నాయకుడిని విమర్శించే అర్హత కౌశిక్ రెడ్డికి లేదని అన్నారు.ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## రైస్ మిల్లులో 'ఫోర్జరీ' భాగోతం

- అధికారుల అండతోనే ధాన్యం కేటాయింపులు.
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
- మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 07/ అక్షరం న్యూస్ –:
పెద్దపల్లి మండలం పెద్దబొంకూరులోని సాయి గణేష్ ఇండస్ట్రీస్‌లో నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కేటాయిస్తున్న అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఆయన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎల్లెంకి సుధాకర్ మాట్లాడుతూ తమ మిల్లులో నెలకొన్న వివాదాల గురించి అధికారులకు ముందే వివరించినప్పటికీ పట్టించుకోకుండా ధాన్యం కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.మిల్లులో మొత్తం తొమ్మిది మంది భాగస్వాములు ఉండగా, గత కొంతకాలంగా ఆర్థిక, వ్యాపార లావాదేవీలపై వివాదాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు.మేనేజింగ్ పార్టనర్లుగా ఉన్న ఎల్లెంకి రవీందర్, ఎల్లెంకి మధుకర్ మరణించిన నేపథ్యంలో మిల్లుకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. అయితే మరో భాగస్వామి ఎల్లెంకి దివాకర్ ఫోర్జరీ సంతకాలు,నకిలీ పత్రాలు సృష్టించి అధికారులను,మిగతా భాగస్వాములను మోసం చేస్తూ మిల్లును నిర్వహిస్తున్నారని ఆరోపించారు.గత ఐదేళ్లుగా భాగస్వామ్య ఒప్పందాలను ఉల్లంఘిస్తూ లాభాల్లో వాటా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇండియన్ పార్టనర్‌షిప్ చట్టం ప్రకారం భాగస్వాములందరి అంగీకారం లేకుండా ఎలాంటి ధాన్యం కేటాయింపు ఒప్పందాలు జరగకూడదని, కానీ పౌర సరఫరాల శాఖ అధికారులు దివాకర్‌తో కుమ్మక్కైనిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.ఈ యాసంగి సీజన్‌లో కూడా మిల్లుకు ధాన్యం ఇవ్వవద్దని ఏప్రిల్ నెలాఖరులో జిల్లా కలెక్టర్‌కు,సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, మళ్ళీ అదే మిల్లుకు ధాన్యం కేటాయించడం శోచనీయమని అన్నారు. తమకు తెలియకుండా కేటాయించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని ప్రభుత్వానికి సీఎంఆర్ ఎగవేస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.సాధారణంగా మిల్లర్లు ఎగవేతకు పాల్పడితే భాగస్వాములందరిపై క్రిమినల్ కేసులు పెడతారని, ఇవన్నీ తెలిసి కూడా అధికారులు అక్రమంగా ధాన్యం కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు.

## కంచనపల్లిలో ఫీడర్ చానల్ పనులు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), మే 07:
రైతులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మండలంలోని కంచనపల్లి ఫీడర్ చానల్ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఉపాధి హామీ పథకం కింద మంజూరయిన ఫీడర్ చానల్ పనులను సర్పంచ్ గొం గళ్ల అబ్రహాం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల జంపయ్య, పంచాయతీ కార్యదర్శి సంపత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శ సిద్ధేశ్, లోనే రవిందర్, జోజిరెడ్డి, పురుషోత్తం, మల్లేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

- రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 07: రైతు అనుకూల పదకాలను అమలు చేస్తూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభసత్వ లక్ష్యమని స్టేషన్ న్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నిడిగొండ గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లును. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ప్రారంభించారు.



అనంతరం సర్పంచ్ బొమ్మ వీరస్వామి అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గోదావరి జలాలతో సాగు విస్తీర్ణంతో పాటు దిగుబడ లు గణనీయంగా పెరిగాయని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికే ప్రభుత్వం మక్కలు, వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. గోదాంలు ఖాళీ లేనందున దాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని. రైతులు అందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం రైతుకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ఒక పంటకు ప్రభుత్వం రూ.4 వేల కోట్ల నుండి రూ.5 వేల కోట్ల వరకు నష్టం భరించడానికి సైతం వెనుకాడడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం రూ.21 వేల కోట్ల రుణాలు తీసుకొని రైతుల ఖాతాలలో జమ చేస్తుందని, అలాగే 24 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందని, రైతు భరోసా కింద పంట సాయం గా రూ.27 వేల కోట్లను రైతులకు పంపిణీ చేసిందన్నారు. పేదల సొంతింటి కల నేరవేర్చిన ఘ నత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని.. నా ఆలోచనంతా నియోజకవర్గ అభివృద్ధి పైనే ఉంటుందని అన్నారు. కొందరు అధికారం లేదనే అక్కసుతో సభ్యత మరచి చౌకబారు విమర్శలకు పూనుకోవడం వారి దివాళకోరుతనానికి నిదర్శనంగా నిల స్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలంలోని 56 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్ రెడ్డి, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, మాసానపల్లి లింగాజీ, గంగిడి నర్సింహా రెడ్డి, కోళ్ల రవి, మహ్మద్ అబ్బాస్ మియా, బొమ్మ గౌతమ్, కొలిపాక రాజు, గొరిగె రవి, గాదె మ హేందర్ రెడ్డి, వెంకట రెడ్డి, జక్కుల కుమార్, మాళ్ల రాజు అఖిల్, బొమ్మ రమేష్, సత్యనారాయణ, వీరోజి తదితరులు పాల్గొన్నారు.





## కంచనపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన అయితా జయరాములు



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), మే 07:
మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలకవర్గం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం బాధ్యతులను స్వీకరించారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పీఏసీఎస్ లో అధికార ప్రతినిధుల నియామకంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. 14 ఫిబ్రవరి 2025 నాటికి ఎన్నికైన సొసైటీ కమిటీలు ఇక యాదాతథంగా కొనసాగనున్నాయి. పీఏసీఎస్ చైర్మన్ గా అయితా జయరాములు బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్మ సిద్ధేశ్, కాంగ్రెస్ నాయకులు లోనే రవిందర్, కొలిపాక మల్లేష్, పురుషోత్తం, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

## లారీలు ధాన్యం ఎగుమతి చేసేందుకు వాహనాలను సిద్ధం ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 వైరా ( అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ గ్రీన్ఫీల్డ్ వద్ద ధాన్యం ఎగుమతి కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ సూచనలతో అధికారులు ఎగుమతి చేసేందుకు లారీలు పంపించేందుకు వాహనాలను సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు సురేష్, కృష్ణారావు , సివిల్ సప్లై అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ తండా చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన సెంట్రల్ జోన్ డీసీపీ, కాజీపేట ఏసీపీ



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 07 / అక్షరం న్యూస్ –:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ తండా చెక్‌పోస్ట్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. చెక్‌పోస్ట్ వద్ద జరుగుతున్న తనిఖీలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వంగర ఎస్సై దివ్యతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పశువుల రవాణాకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానాస్పద వాహనాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రాత్రి వేళల్లో మరింత నిఘా పెంచి చెక్‌పోస్ట్ వద్ద పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.ప్రజల భద్రతతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణలో చెక్‌పోస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై దివ్యతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీలను కలుపుకొనిమేయర్ స్థానమే

- లక్ష్యంగా ముందుకు సాగాలి ...గుండాల కృష్ణ.



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

మున్నూరు కాపులు రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్ష్యంగా బీసీలను కలుపుకొని ముందుకు సాగాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ సూచించారు. మున్నూరు కాపు కులస్థుల సమావేశం కృష్ణ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మున్నూరు కాపులకు ఛైర్మన్ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం శ్రమ శక్తి అవార్డు కు ఎంపికైన కొత్తా సీతారాములు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమున్నూరుకాపు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కనకం జనార్ధన్, సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు మూలగొండ్ల శ్రీహరి ఉప్పు మోహన్ రావు ఎర్ర అప్పారావు నరాల సత్యనారాయణ నరసింహారావు అల్లం వీరభద్రం పగడాల మోహన్ రావు తోట శేఖర్ కనకం భద్రయ్య మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై షోకాజ్ నోటీసులు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే7(అక్షరం న్యూస్ )

గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నిర్వహణలో జిల్లా కలెక్టర్ గారి ఆకస్మిక తనిఖీ లో నిర్లక్ష్యం జరిగినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ సంబంధిత ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వహించని స్థానిక వైద్యులు మరియు సంబంధిత సిబ్బందికి ఈ రోజు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారుప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, విధుల పట్ల నిర్లక్ష్యం ఏ స్థాయిలోనైనా సహించబోమని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారుఆసుపత్రులలో సమయపాలన, రోగులకు మర్యాదపూర్వక సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత వంటి అంశాలలో ఎటువంటి అలసత్వం ఉండరాదని సూచించారుజిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని హెచ్చరించారువిధి నిర్వహణలో అలక్ష్యం చేసిన సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారుప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు

## ఖమ్మంకు క్రికెట్ కళకు "రఘురాం" కసరత్తు..

- స్టేడియం వేటలో ఎంపీ రామసహాయం ..
- రఘునాథపాలెం మండలం జింకల తండా,
- ఖమ్మం రూరల్ తల్లంపాడు వద్ద ?స్వయంగా
- గుట్టల పైకి ఎక్కి స్థలాల పరిశీలన..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

ఖమ్మం: నగర సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కావాల్సిన సాధ్యాసాధ్యాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోరిక మేరకు..గురువారం ఆయన రఘునాథపాలెం మండలం జింకల తండా సమీపంలో గుట్టల ప్రాంతం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద హైవే వెంట ఉన్న కొండల ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.

### శ్రమకోర్చి.. గుట్టపైకి

స్టేడియం నిర్మాణానికి విశాలమైన, అనువైన భూమిని గుర్తించే క్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి శ్రమను లెక్కచేయకుండా రాళ్లు, రప్పలతో నిండిన గుట్టపైకి కాలినడకన ఎక్కారు. ఎగుడుదిగుడు మార్గాల గుండా ప్రయాణించి, గుట్టపై నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఖమ్మం క్రీడాకారుల కలల ప్రాజెక్టు అయిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, రఘునాథపాలెం ఎమ్మార్వో ఎస్.శ్వేత, ఖమ్మం రూరల్ ఎమ్మార్వో విజయేందర్ రెడ్డి, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

- మేయర్ మహంకాళి స్వామి

జ్యోతి నగర్ ఎన్ టి పి సి మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంలా పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యానికి తోడు ప్లాస్టిక్ కారణంగా స్థానికులు క్యాన్సర్ వంటి రోగాలతో అనారోగ్యం బారినపడుతున్నారని అన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో వెలువడుతున్న చెత్తలో ఎక్కువ శాతం ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వెలువడుతున్నాయని అన్నారు.ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటించి నిషేధం పకడ్బందీగా






అమలు చేస్తే ఈ సమస్య ఉండదని అన్నారు. ప్రతి వ్యాపార సంస్థ వద్ద ప్లాస్టిక్ నిషేధంపై బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. నిషేధం ఉల్లంఘించినవారి నుండి నిస్సంకోచంగా జరిమానా వసూలు చేయాలని అన్నారు. ఫంక్షన్ హాళ్ల నుండి ప్లాస్టిక్ చెత్త వెలువడుతున్నందున నోటీసులు జారీ చేయాలని అన్నారు. రేపటి నుండి జరిమానాలు వసూలు చేయడం ప్రారంభించాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలులో చురుగ్గా పని చేసినవారికి ప్రోత్సాహకం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎ సి పి శ్రీహరి, టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్ లు ,జవాన్లు పాల్గొన్నారు.

### అధిక ధరలకు స్టాంప్ పేపర్ లను అమ్ముతున్న

## స్టాంప్ వెండర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

- సబ్ రిజిస్ట్రార్ తిరుపతి నాయక్ కు వినతి పత్రం ఇచ్చిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలో స్టాంప్ పేపర్లు, ప్రభుత్వ ధరల కంటే అధికంగా, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్ కు ఇచ్చిన వినతి పత్రం లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు లిమద్దెల దినేష్లి డిమాండ్ చేశారు. గురువారం సబ్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. స్టాంప్ పేపర్లు అధిక ధరలకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని, రుణాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్, స్థిరాస్తి పంపకాలు, భూముల కొనుగోళ్లు, విద్యార్థుల ఉపకార వేతనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అఫిడవిట్ తయారీ, ఇతర క్రయవిక్రయాల కోసం నాన్ జ్యుడీషియల్ పేపర్లు ప్రజలకు నిత్యం అవసరమౌతాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడుతుండటంతో అభ్యర్థుల ఆదాయ ధ్రువీకరణపత్రంతో పాటు ఇతర అవసరాలకు స్టాంపు పేపర్లు తప్పనిసరి చేయడం తో దీన్ని ఆసరాగా చేసుకొని విక్రయదారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి ఆర్థిక దోపిడీ కి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇట్టి అక్రమ విక్రయాలపై అధికారుల అజమాయిషీ లేకపోవడంతో వారు చెప్పిన రేటుకు వినియోగదారులు స్టాంప్ పేపర్ లు కొనుగోలు చేయడం తప్పడం లేదని ఆయన అన్నారు. గోదావరిఖని ప్రాంతంలోని లక్ష్మి నగర్ స్టాంపు వెండర్ల వద్ద రూ.20, రూ.50, రూ.100 విలువైన స్టాంపు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ మీద 30 నుంచి గరిష్ఠంగా 50 శాతం అధికంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎందుకు అధికంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే అవసరం ఉంటే తీసుకోండి లేకుంటే వెళ్ళండి అనే సమాధానాలు చెప్తుంటే గత్యంతరం లేక ఎక్కువ డబ్బులకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.స్టాంపు వెండర్లు




తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇండెంట్ పెట్టి స్టాంపు పేపర్లు కొనుగోలు చేస్తుంటారని , ప్రభుత్వం వీటి విలువ ఆధారంగా విక్రయాలపై అయిదు శాతం కమీషన్ ను కొనుగోలు సమయంలో మినహాయింపునిస్తోంది. కానీ అసలు ధరకు అదనంగా తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే కొరత ఉందంటూ వెండర్స్ బుకాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిబంధనలను మేరకు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని , జిల్లాలో సంబంధిత అధికారుల తనిఖీలు కూడా కరువయ్యాయని ఆయన అన్నారు. పలువురు స్టాంపుల విక్రయదారులు నిబంధనలకు విరుద్ధంగా నాన్ జ్యుడీషియల్ స్టాంపులపై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ రూ.100 స్టాంపు పేపరుకు రూ.150, రూ.50లకు రూ.80, రూ.20 ఉన్న దానిని రూ.30 ధరలకు విక్రయిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకవడం బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వారి పై కఠినమైన చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని, . ముఖ్యంగా ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, స్టాంప్ వెండర్లు ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్నందున వారిని "ప్రజా సేవకులు" గా పరిగణించాలని, దీనివల్ల వారు అధిక ధరలు వసూలు చేస్తే కేవలం లైసెన్స్ రద్దు మాత్రమే కాకుండా, అవినీతి నిరోధక చట్టం కింద కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు లైసెన్స్ రద్దు, స్టాంప్ చట్టం నిబంధనలను ఉల్లంఘించినందుకు వెండర్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేస్తారని, క్రిమినల్ కేసులు, సెక్షన్ 420 (మోసం) మరియు ఇతర సంబంధిత స్టాంప్ చట్టాల కింద కేసులు నమోదు చేయబడతాయనిజరిమానాలు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినందుకు లేదా ప్రజలను మోసం చేసినందుకు భారీగా జరిమానాలు మరియు కఠిన మైన చట్టాలు ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు స్పందించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా స్పందించి ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రాయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలి

- ట్రాన్స్కో ఏ ఈ రాహుల్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే0 7:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్ బిజిలి యోజన పథకం ను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్తు బిల్లులను తగ్గించుకోవాలని రఘు నాథపల్లి ట్రాన్స్కో ఎఇ రాహుల్ అన్నారు. రఘునాథపల్లి రైతు వేదిక భవనంలో గురువారం జరిగిన రైతు వారోత్సవకార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ ముఫ్ బిజిలీ యోజన పథకం కింద గృహ విద్యుత్తు వినియోగదారులతో పాటు వ్యవసాయ బోరు మోటార్లు వినియోగించుకునే రైతులు సైతం ప్రభుత్వం అందించే సబ్సిడిని సద్వినియోగం చేసుకొని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని విద్యుత్తు బిల్లులు తగ్గించుకునే అవశ్యకత గురించి వివరించారు. సోలార్ ద్వారా నెలవారీ విద్యుత్తు వినియోగాన్ని తగ్గించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కరుణాకర్, ఖిలాషాపూర్ ట్రాన్స్కో ఇన్చార్జీ ఎఇ వినయ్. భాంజీపేట సర్పంచ్ గైని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దారెడ్డి కళాశాల విశ్రాంత సూ పరిండెంటెంట్ సంజీవ రావు మృతి ...

- భౌతకకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన గుండాల కృష్ణ ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

సిద్ధారెడ్డి కళాశాల సూ పరిండెంటెంట్ సంజీవ రావు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎస్.బి.ఐ.టి.,ఆర్జేసి విద్యాసంస్థ ల ఛైర్మన్ గుండాలకృష్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు..ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన పనిని నిబద్ధత తో పూర్తి చేసే వ్యక్తి సంజీవ రావు అని కొనియాడారు.ఆయన పదవీ విరమణ తర్వాత తమ ఎస్.బి.ఐ.టి.లో కూడా సూపరింటెంటెంట్ గా పనిచేశారని గుర్తు చేసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఘనంగా వరుణ్ పుట్టినరోజు వేడుకలు..

- బస్టాండ్ లో మజ్జిగ పండ్లు పంపిణీ ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 వైరా (అక్షరం న్యూస్)

వైరా లో చిన్ననాటి స్నేహితులు మిత్రబృందం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర హస్త కళల సంస్థ చైర్మన్ నా యుడుసత్యనారాయణ ఏకైక కుమారుడు నాయుడు వరుణ్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారి మిత్రబృందం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికులకు మజ్జిగ మరియు అరటి పండ్లను వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేమున్నాము స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మరియు వరుణ్ నాయుడు మిత్రబృందం మిట్టపల్లి కిరణ్ కుమార్ కొణతాలపల్లి సుజిత్ యాండ్ర పుడి శివశంకర్ తదితర ఆధ్వర్యంలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి నాయుడు వరుణ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ టి పిసి కృష్ణా నగర్ లో మేయర్ పర్యటన

- పరిసరాల పరిశుభ్రతపు సహకరించాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఖాళీ ప్లాట్లు వాటి యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు సందర్శనలో భాగంగా గురువారం 34 వ డివిజన్ కృష్ణా నగర్ లో స్థానిక కార్పొరేటర్ స్వప్న ప్రియ భరత్ గౌడ్ తో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున పిచ్చి చెట్లు , తుప్పలు , పొదలు పెరిగి పందులకు ఆవాసమై అపరిశుభ్రత నెలకొంటున్నదని అన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈ రోజు చేపట్టిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో కొన్ని స్థలాల్లో నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల మీదకు వచ్చిన కొమ్మలను తొలగించడం జరిగిందని అన్నారు. డివిజన్ లో ఉన్న ప్రదాన నాలాపై ఆక్రమణలు ఉండడంతో నీళ్ళు సాఫీగా ప్రవహించక ఇళ్లల్లోకి వర్షా కాలంలో వరద వస్తుందని అన్నారు. సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో యంత్రాలతో పాటు ఇరవై మంది మునిసిపల్ పారిశుధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగించడం జరిగిందని అన్నారు. ఆక్రమణలు కూడా తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ లలో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ చేసిన సూచనల మేరకు సానిటేషన్ డ్రైవ్ నిరంతర ప్రక్రియ గా కొనసాగించడం జరుగుతుందని అన్నారు. మునిసిపల్ డ్రెయిన్ క్లీనర్లు చాలా బాగా పని చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా సహకరించి రోడ్ల మీద , కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని అన్నారు. రామగుండం నగరాన్ని అద్భుత నగరం గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నరు. కాగా ఈ సంధర్భంగా కృష్ణా నగర్ లో పట్టణ ప్రణాళికా విభాగం ఆద్వర్యంలో కాలువలపై నిర్మించిన పలు ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు కొలను కవిత రెడ్డి అసిఫ్ పాషా , నగర పాలక సంస్థ డి ఇ ఇ షాభాజ్ , టి పి ఎస్ నవీన్ , వార్డు అధికారి బీచుపల్లి తిరుపతి , శానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్, భద్రత పై అవగాహన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/మే 7/అక్షరం న్యూస్ -:

కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తవారిపేట గ్రామంలో గురువారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 38 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. అదేవిధంగా ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత,సైబర్ మోసాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ మోసాలు, సోషల్ మీడియా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 సేవలను వినియోగించాలని తెలిపారు. గంజాయి మరియు మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించిన విక్రేతల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు,వరకట్నం వంటి సామాజిక దుష్ప్రవర్తనలను నిరోధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం స్వీయరక్షణ మరియు నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాల ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించడంతో పాటు భద్రతను పెంచవచ్చని వివరించారు. మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు కుటుంబసభ్యులు, స్నేహితులతో మాట్లాడాలని, అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని అవగాహన కల్పించారు. ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం, నేరాలను నివారించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

### విద్య, వైద్య మౌళిక వసతుల నిర్మాణ

## పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రాజెక్ట్ వారీగా సమస్యలను నివేదికల్లోస్పష్టంగా పేర్కొనాలి..
- కేజీబీవీ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి..
- విద్య, వైద్య మౌళిక వసతుల
- నిర్మాణ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7( అక్షరం న్యూస్)

జిల్లాలో కొనసాగుతున్న విద్య, వైద్య మౌళిక వసతుల అభివృద్ధి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి విద్య, వైద్య రంగాల మౌళిక వసతుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 15 జూనియర్ కళాశాలల మరమ్మతు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇకపై నిర్వహించే ప్రతి సమీక్ష సమావేశానికి ప్రాజెక్ట్ వారీగా ఎదురవుతున్న సమస్యలను స్పష్టంగా నివేదికల్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్య మౌళిక వసతుల అభివృద్ధి పనుల్లో ఎదురయ్యే ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో 50 లక్షలకు పైబడిన 11 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, తిరుమలాయపాలెంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకలకు విస్తరించడం, జిల్లాలో జరుగుతున్న 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. టీజీఈడబ్ల్యూఐడీసీ ద్వారా 50 లక్షలకు పైబడిన 24 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని భవిత కేంద్రాల పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, వైరా జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల టెండర్ ప్రక్రియను త్వరగా ముగించాలని తెలిపారు. కెజిబివి పనులను సమయానికి పూర్తి చేయడంతో పాటు నిధులను క్రమం తప్పకుండా వినియోగించాలన్నారు. 14 కేజీబీవీ పనులకు నాబార్డ్ నిధులు మంజూరైనందున పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వై. వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఎం. యాకోబు,టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ బుగ్గయ్య, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ టి. ఉమా మహేష్, ఆర్ అండ్ బి ఈఈ ఎం.ఎ. బషీర్, పీఆర్ ఈఈ యు. మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతూ

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు...

- రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతూ
- అడ్డగుంటపల్లి గోదావరిఖని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు...

బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అడ్డగుంటపల్లి గోదావరిఖని లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్లో జరగనున్న భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి స్వాగతం పలుకుతూ గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నరేంద్ర మోడీ గారు మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తుండటం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణ సమాజం ఆయన రాకను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ప్రజలు మోడీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్‌లో తెలంగాణ కోసం తీసుకోబోయే కీలక నిర్ణయాలు, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నేపథ్యంలో మోడీ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. ఈ సభకు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్తారని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. రేపటి తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు దిశగా ప్రధాని నరేంద్ర మోడీ దిశానిర్దేశం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, సిలారపు కళ్యాణ్ మదరబోయిన రాకేష్, హనుమాన్ల వెంకటేష్,దామోదర అయ్యగారు,సూర్యదేవర జ్యోతి,పల్లే రాణి,శమంతకమణి,శైలజా,వినయ్,సాయి,బిన్న,బంటి ,శివ,వంశీ తదితరులు పాల్గొన్నారు.






## బ్రోకర్ కేటీఆర్ జాగ్రత్త..!

- మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించం
- ప్రభుత్వ ఖర్చులతో చికిత్స చేయిస్తాం
- వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్.



వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / మే 7 / అక్షరం న్యూస్ -:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకునేది లేదని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వ ఖర్చులతో ఆస్పత్రిలో చికిత్స చేయిస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయూబ్ మాట్లాడుతూ, బుధవారం వరంగల్‌లో జరిగిన రైతు సభలో కేటీఆర్ ముఖ్యమంత్రిపై పరుష పదజాలంతో మాట్లాడటం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని దోచుకుని, ఇప్పుడు రైతుల పేరుతో సభలు పెట్టడం హాస్యాస్పదమని విమర్శించారు. రైతుల కోసం మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, కేజీ టు పీజీ ఉచిత విద్య వంటి [illegible] ఆరోపించారు. రైతుల సమస్యలను విస్మరించి, వేలాది కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. అలాంటి నాయకుడిపై అనుచితంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. వరంగల్‌కు చెందిన నాయకులు కూడా స్పందించి నిజాలు చెప్పాలని, అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు ఏం చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకే దగ్గరవుతారని విమర్శించారు. కేటీఆర్ మర్యాదగా మాట్లాడాలని, వరంగల్ గడ్డ చరిత్ర తెలుసుకుని వ్యవహరించాలని హెచ్చరించిన మహమ్మద్ ఆయూబ్ మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. నీ సొంత సోదరి నిన్ను అసహ్యించుకున్న విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని నీ మోసాలను బహిరంగంగా మీ సోదరి చెప్పడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నావని నీకు అవసరమైతే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున పిచ్చి ఆసుపత్రిలో చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. పోరుగడ్డ వరంగల్ లో ఇంకోసారి కాలు పెట్టి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే పోచం మైదాన్ లో రాణి రుద్రమదేవి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో చూపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యం, తూల రవి, శ్రీనివాస్, దాడి శివ, మాధవరెడ్డి, ఇండ్ల రవి, ఈగ దామోదర్, నాంపల్లి యాదగిరి, జన్ను అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 7 / అక్షరం న్యూస్ -: :

తమిళనాడు గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని హాస్యాస్పదంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తమిళనాడు రాష్ట్ర ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని,ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు!!? కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గవర్నర్ వ్యవస్థను పూర్తిగా రాజకీయ మయం చేశారని విమర్శించారు. 2017-2018 లో గోవా,మణిపూర్, మేఘాలయ,కర్ణాటకలలో జరిగిన పరిణామాలను గుర్తుచేశారు. అప్పట్లో ముందు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి,తర్వాత అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారని అదేవిధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా విజయ్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీవీకే పార్టీకి దాదాపు మెజారిటీ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వడంలో గవర్నర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని గవర్నర్ ఈ విధంగా వ్యవహరించడంలో బీజేపీ పాత్ర లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగ హక్కులు రాజకీయ నాయకులకు మాత్రమే కాదని,ప్రజలకు కూడా తెలుసన్నారు. ఇప్పటికైనా గవర్నర్ విజయ్ కి ప్రభుత్వం ఏర్పాటు చేసే మొదటి అవకాశం ఇవ్వాలని,108 మంది ఎమ్మెల్యేలతో టీవీకే అతిపెద్ద పార్టీగా నిలిచిందని,విజయ్ మాత్రమే ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చారని, మరే ఇతర పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ను కోరనప్పుడు గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటుందని విమర్శించారు.

ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, ధనుంజయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సభ్యుని కుటుంబానికి రూ.2 లక్షల భీమా చెక్కు అందజేత



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 07 / అక్షరం న్యూస్ -:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో అమలవుతున్న జనతా పర్సనల్ యాక్సిడెంటల్ పాలసీ కింద కొత్తపల్లి గ్రామానికి చెందిన సంఘ సభ్యుడు అప్పని నాగేంద్రం ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన కుటుంబానికి రూ.2 లక్షల భీమా చెక్కును గురువారం సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి డైరెక్టర్ల సమక్షంలో నాగేంద్రం భార్య అప్పని అనితకు భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ సభ్యుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే సంఘ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షుడు గజ్జి వీరయ్య, డైరెక్టర్లు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామస్తులు సాంబత్తిని నాగేశ్వరావు రాంబాయి దంపతుల కుమారుడు రాజేష్ వెడ్స్ అలేఖ్య వివాహ మహోత్స కార్యక్రమం తల్లాడ పట్టణంలోని లూర్దు మాత చర్చి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, రామచంద్రాపురం సర్పంచ్ తోట రామారావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా మహేష్, రేగళ్ల రామారావు, భూక్య అంజయ్య, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చాం..
- ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం..
- ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు తుమ్మల







ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.



ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు, యుపిఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నేతాజీ పార్క్, డి.ఎఫ్.టి. స్కీమ్ క్రింద త్రాగునీరు సరఫరా సౌకర్యాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ముందుగా 46 వ డివిజన్ సారథి నగర్ ఆర్.యు.బి వద్ద మున్సిపల్ సాధారణ నిధులు ఒక కోటి 8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పంపింగ్ వెల్ 33వ డివిజన్ లో సుడా నిధులు 30 లక్షలతో, 34 వ డివిజన్ లో 53 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణపనులకు, 32వ డివిజన్ గుట్టల బజార్ లో 30 లక్షలతో, 50 లక్షలు సాధారణ నిధులతో సీసీ కాలువల నిర్మాణ పనులకు, 40వ డివిజన్ నిజాంపేటలో 66.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు, 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్ లో 101.60 లక్షలతో సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ రాపర్తి నగర్ బైపాస్ రోడ్డు వద్ద చౌదరి హోటల్ నుండి రైల్వే కల్వర్టు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 15వ డివిజన్ లో 30 లక్షలతో అదనపు గదుల నిర్మాణ, మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అలాగే 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో 39.40 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్, కల్వర్టు లను, 12వ డివిజన్ లకారం ట్యాంక్ బండ్ వద్ద 49.80 లక్షలతో ఏర్పాటు చేసిన నేతాజీ పార్క్ ను, 15వ డివిజన్ అల్లిపురం లో అమృత్ నిధులు కోటి 60 లక్షలతో నిర్మించిన 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి వాటర్ ట్యాంక్, మున్సిపల్ నిధులు కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన డ్రింక్ ఫ్రమ్ ట్యాప్ సరఫరాను మంత్రివర్యులు ప్రారంభించారు. అనంతరం అల్లీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి మనకు ఉన్న అవకాశం మేరకు సేవ చేసే అవకాశం మనకు లభించిందని, దానిని గత 5 సంవత్సరాలుగా చక్కగా నిర్వహించిన కార్పోరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. ఖమ్మం ప్రజలు, శ్రీ రామ చంద్ర మూర్తి ఇచ్చిన అవకాశం మేరకు గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని, మొదట ఎన్టీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, అన్ని పార్టీలలో సముచితమైన స్థానం, గౌరవం తనకు లభించిందని అన్నారు. పల్లె పల్లెకు రహదారి, మంచి నీరు విద్యా, వైద్యం సౌకర్యంతో పాటు భారీ ప్రాజెక్టులు కూడా తీసుకుని వచ్చి ఖమ్మం జిల్లా చరిత్రలో తనకు ఒక పేరు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా పని చేసామని అన్నారు. నేను తప్పు చేస్తే ప్రజలకు చెడు పేరు వస్తుందని ఒక యజ్ఞం చేసినట్లుగా నిష్టగా రాజకీయం చేస్తున్నానని అన్నారు. జీవితంలో తనకు ఇంతటి గౌరవం తీసుకుని వచ్చిన ప్రజలకు మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఖమ్మం ప్రజల మన్నలను పొందాలని భగవంతుని కోరుకుంటూ ఐదు సంవత్సరాలు విజయ వంతంగా పదవికాలం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూలి 24 గంటల పాటు నీరు వచ్చే విధంగా అల్లిపురంలో వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కారణంగా ఇక్కడ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, స్వామి నారాయణ కళాశాల, ఇస్కాన్ టెంపుల్, వెలుగు మట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం గత 5 సంవత్సరాలుగా ఖమ్మం నగర పాలకవర్గం కృషి చేసిందని అన్నారు.







అనంతరం మంత్రివర్యులు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిసిహెచ్ఎస్ గంగాధర్, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ శ్రీనివాస్, ఏఈ నవజ్యోతి, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# చెట్టును డీకొట్టిన కారు: ఒకరి మృతి



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/మే7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని కళ్యాణి ప్రాజెక్టు సమీపంలో అతివేగం వల్ల కారు చెట్టును ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలకేంద్రానికి చెందిన దండ నాగరాజు గురువారం హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి తిరిగి వెళుతున్న క్రమంలో అతివేగం వల్ల కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంఎల్లారెడ్డి ప్రభుత్వా సుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు స మాచారం అందించారు.ఘటనపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీ సులు తెలిపారు.

# ఎల్లారెడ్డి నూతన ఎస్ ఐ గా రాజు బాధ్యత లు స్వీకరణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నూతన ఎస్ ఐ గా రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లోభాగంగా ఆయన రాజంపేటనుండిఎల్లారెడ్డికి బదిలీపైవచ్చారు. ఇప్పటివరకు ఇక్కడఎస్ఐగా విధులు నిర్వహిం చిన బొజ్జ మహేష్ కుమార్ రాజంపేటకు బ దిలీ అయ్యారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరంనూతన ఎస్సైరాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలప్రజలుపోలీసులకుసహకరించి సమాజంలోశాంతిభద్రతలుకాపాడేందుకు ముందుకురావాలనిఆయనవిజ్ఞప్తిచేశారు.

# ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులకు ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 7/అక్షరం న్యూస్: పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఎల్లారెడ్డిమండలకేంద్రంలోని రుద్రారం గ్రామా నికి చెందిన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి ని ముస్కాన్(తండ్రి అహ్మద్) 600 మార్కు లకు గాను 577మార్కులు సాధించి ఎల్లారె డ్డి మండల టాపర్ గా నిలిచి విశేష ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా మండల కేంద్రం లోని మాచాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బోనగిరి నందిని(తండ్రి బోనగిరి అంజయ్య)600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా ఎ ల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినిలు సాధించిన ప్రతిభను గుర్తిస్తూ గురువారం విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులను పూలమాలలు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా చదువులో రాణిస్తూ ఉన్న త శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరంకమిటీసభ్యులుమాట్లాడు తూ,విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం సమాజపురోగతికి ఎంతోఅవసరమని, ము స్కాన్, బోనగిరి నందిని విజయం తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొ న్నారు.కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పా ల్గొని అభినందనలు తెలిపారు.

# పీఎమ్ కుసుమ్ పథకం ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి జూ



చొప్పదండి /కరీంనగర్,మే 07 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం వ్యవసాయ క్షేత్రాలు - సౌర విద్యుత్ కేంద్రాలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య పీఎమ్ కుసుమ్ పథకం ద్వారా రైతులు రెండు మెగావార్ట్స్ సామర్థ్యం కలిగిన సౌర ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సహకార సంఘాలు కూడా ఈ పథకం ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మమత వ్యవసాయ యాంత్రికరణ పథకం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ రైతుల వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత మాట్లాడుత వ్యవసాయ అవసరాలకు పీఎం కుసుమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి గారు మాట్లాడుతూ వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ, విద్యుత్ శాఖ సలహాలను సూచనలను పాటించాలని,సబ్సిడీలను వినియోగించుకోవాలని రైతులను కోరనైనది . ఈ కార్యక్రమంలో ఏఈ చొప్పదండి ఆడే చంద్రయ్య, ఏఈ అర్ణకొండ విద్యాసాగర్,, ఉద్యానవన శాఖ అధికారి రోహిత్, హాకా మేనేజర్ కృష్ణయ్య గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జోష్న, కవిత ,సాయి ప్రసన్న, సంపత్ ,రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో నమోదైన నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరిన ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 7 / అక్షరం న్యూస్ - : హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం రోజు ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన రెవెన్యూ మరియు గృహనిర్మాణ అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో “తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య “ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో 22 అ కింద నిషేధిత జాబితాలో నమోదైన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 20 వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సి సి ఎల్ ఏ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.అలాగే యాదగిరిగుట్ట రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా తుర్కపల్లి మండలానికి అదనంగా మరో 50 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరగా, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రివర్యులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇంకా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో గతంలో నిర్మించిన ఇళ్లను ఫారెస్ట్ భూములుగా గుర్తించడం వల్ల కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు నిలిచిపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత భూములను ఫారెస్ట్ జాబితా నుండి తొలగించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా పెరిగిన రేషన్ కార్డుల సంఖ్యకు అనుగుణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో కూడా ఆలస్యం లేకుండా అందుబాటులో ఉన్న వాహనాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన ఈవో కి వినతి పత్రం అందజేత.





యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 7 / అక్షరం న్యూస్ -: : గురువారం రోజు యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన ఈవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్లుగా కొత్త టెండర్లు లేకుండా వారి ఇష్టానుసారంగా రాజకీయ పలుకుబడితో వర్తక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కొత్తవారికి అవకాశం లేకుండా తక్కువ కిరాయిలతో దుకాణాలు నిర్వహిస్తున్నారు అని ఎన్నో ఏళ్లుగా రెన్యువల్ కాకుండా వీళ్ళ పలుకుబడితో అడ్డుకుంటున్నారు అని స్థానిక నిరుద్యోగులు తక్కువ జీతాలకు దూర ప్రాంతానికి వెళ్లి పని చేయాల్సి వస్తుంది అని వీరి వల్ల దేవస్థానానికి నష్టమే కాకుండా భక్తులను కూడా దోపిడికి గురి చేస్తూ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లేకుండా చేస్తున్నారు అని అన్నారు. ఇట్టి షాపులను మే 31 లోపు వేలం వేయకుంటే జూన్ 1 నుండి స్థానిక నిరుద్యోగులు అందరూ కొండపైకి వెళ్లి కొబ్బరికాయలు పూలు, పండ్లు, వస్త్రాలు అమ్ముకుంటాం అని వారు తెలియజేయడం జరిగింది..

# హజ్(మక్కా)యాత్రికులకు ఘన సన్మానం




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మైనా రిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆ ధ్వర్యంలో పవిత్ర మక్కా యాత్ర (హజ్)కు బయలుదేరనున్న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రాని కి చెందిన మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీ న్,షేక్ సిరాజుద్దీన్,షేక్ ముజాజుద్దీన్, మొహమ్మద్ హనీఫ్, మొహమ్మద్ ఆరిఫ్ లను గురువారం ఘనంగాసన్మానించారు. పూల మాలలు వేసిశాలువాలతో సత్కరించి,యాత్రికులు పవిత్ర హజ్ యాత్ర విజయవంతం గా పూర్తి చేసుకుని, క్షేమంగా తిరిగి రావాల ని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ మాట్లా డుతూ హజ్ యాత్ర ఇస్లాంలో అత్యంత ప విత్రమైన ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతుందని,ఆర్థిక స్తోమత కలిగిన ప్రతి ముస్లిం జీవితంలో కనీసం ఒక్కసారైనా హ జ్ యాత్రచేయడం తప్పనిసరిఅని, హజ్ యాత్రకు వెళ్లడం ముస్లింలుగొప్ప అదృష్టం గా భావిస్తారని, దీనినిఆధ్యాత్మిక పరిపూర్ణతకుచిహ్నంగా పరిగణిస్తారని, హజ్ యాత్ర అల్లాహ్ పట్ల భక్తి,సహనం,త్యాగం, సమాన త్వం వంటి విలువలను ప్రపంచానికి చాటి చెబుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు షేక్ గయాజుద్దీ న్ తోపాటుకమిటీ సభ్యులు ముకరం అలీ, సయ్యద్ మీర్,అహ్మద్ పాషా,హబీబ్ జాని, అహ్మద్, షాదుల్, జలాలుద్దీన్,మాజీ ఎంపీ టీసీ షేక్ సకావత్ అలీ, మక్సుద్, అజహర్, మహబూబ్, సుమేర్ తదితరులు ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ముందుచూపుతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ గాలికి వదిలేసిన. బిఆర్ఎస్



ఓదెల/పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలో

పొత్కపల్లి మానేరు లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వర్గీయ మాజీ ఏమ్మెల్యే గీట్ల ముకుందర్ రెడ్డి చొరవతో మానేరు నుండి పొత్కపల్లి పెద్దచెరువు లోకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని నిప్పే విధంగా చర్యలు చేపట్టి రైతులకు మేలు కలిగేలా శ్రీకారం చుట్టారు..కానీ గత 10 సంవత్సరాలలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి వాటిని నిరుపయోగంగా మార్చారు తద్వారా రైతులకు తీరని నష్టం కలిగింది ఇప్పుడు మన రైతు బాంధవుడు మన టేలెండ్ ప్రాంత అపారభగీరధుడు తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వాటిని మళ్లీ పునరుద్ధరణ చేసే విధంగాచర్యలు చేపట్టారు అందుకుగాను ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిమూల ప్రేమ్ సాగర్ రెడ్డినిలి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన వివరాలు తెలుసుకొని తనకు తెలియజేయాలని ఆదేశించారు వారి ఆదేశాల మేరకు పొత్కపల్లి స్థానిక సర్పంచ్ అంబాల సారమ్మా కొమురయ్య ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ , పాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ దాసరి రాజన్న మరియు వార్డ్ సభ్యులు, మరియు పుల్లూరి రాంబాబు ,మ్యాకల అనిల్,పిట్టల అంజయ్య,వంగ రవీందర్,పోతరం కొమురయ్య ఆకుల సంపత్ మరియు ముఖ్య నాయకులతో కలిసి మానేరులోని లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి అక్కడి పరిస్థితులు ఏమ్మెల్యే కి ఫోన్ చేసి వివరించారు

# పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**•బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్ హెచ్చరిక**



చొప్పదండి/ కరీంనగర్,మే 07 (అక్షరం న్యూస్ )

కేంద్ర హోం శాఖా సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ.. కౌశిక్ రెడ్డి తన అహంకారాన్ని పక్కన పెట్టి, నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత దూషణలకు దిగడం కౌశిక్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బిజెవైయం నాయకులు , కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి మాటల్లో కనీస రాజకీయ సంస్కారం లేదని, యువతకు ఆయన ఇచ్చే సందేశం ఇదేనా అని ప్రశ్నించారు.అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా, కేవలం వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉండాలని ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి పర్యటనలను అడ్డుకుంటామని, తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# గుంపుల గ్రామ రైతు వేదిక లో రైతు వారోత్సవాలు



ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్)

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా “రైతు వారోత్సవాలు” కార్యక్రమం ఓదెల మండలంలోని గుంపుల రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలను చంద్ర శేఖర్ అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వివరించారు. వినియోగదారులకు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా, ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా. పీఎం కుసుమ, పథకం ద్వారా వినియోగదారుల నివాస గృహాల పై సోలార్ విద్యుత్ సెట్స్ సబ్సిడీ పై ఏర్పాటు చేసుకొని స్వంతగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు అని తెలిపారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి ఐతే , ఆ విద్యుత్ ప్రభుత్వం ఇంటి యజమాని నుండి కొనుగోలు చేసి , యజమానికి డబ్బులు చెల్లిస్తుంది అన్నారు.కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, రైతు సోదరులు, భూసార పరీక్ష చేసుకొని, భూసార పరీక్షల ఆధారిత ఎరువుల వినియోగం చేయాలి అన్నారు. రానున్న వానకాలం లో మార్కెట్ లో డిమాండ్ ఉన్న సన్న రకాలు బిపిటి 5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం 1638, వరంగల్ 44, వరంగల్ 962, జేజేలు 1798 సన్న రకాలు సాగు చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో ఏఈఓ కిరణ్, హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ భూమి కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం



ఓదెల/ పెద్దపల్లి మే 06

(అక్షరం న్యూస్ ) రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం పంటలు ధాన్యం అమ్ముకోవడానికి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మార్కెట్ యార్డ్ కు భూమి కేటాయించాలని గురువారం ఓదెల తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ సతీష్ కంకిరెడ్డి

ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ ఓదెల గ్రామ పరిధిలోని 462 సర్వే నంబర్ ల ప్రభుత్వ భూమి ఉన్నదని అది కొంతమంది ఆక్రమించుకుంటున్నారని వెంటనే ఆ భూమిని హద్దులు వేసి గ్రామ పంచాయతీ కి అప్పగించాలని తహసీల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఇట్టి భూమిని రైతులకు మార్కెట్ యార్డ్ కొరకు ఇవ్వడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేసినట్టు అయితదని అందుకే పాలకవర్గం అందరం కలిసి దీనిపై సమాలోచన చేసి రైతులకు అప్పగిస్తున్నట్టయితే మార్కెట్ యార్డ్ కు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటదని ప్రవేటు భూములలో దాన్యం పోయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంతేకాకుండా మార్కెట్ యార్డ్ భూమి లేకపోవడంతో అనేక మంది రైతులు ప్రధాన రహదారులు వెంబడి ధాన్యం పోయడంతో అనేక ప్రమాదాలు జరిగి చాలామందికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుందని కొన్ని అనర్థాలు కూడా జరిగాయని అలాంటి అన్ని అరికట్టాలంటే తప్పకుండా ఈ భూమిని మార్కెట్ అప్పజెప్పాలని. అన్నారు అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ కోసం 3 గుంటల స్థలం కేటాయించాలని వినతి పత్రం లో కోరడం జరిగిందని దీనికి తహసిల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య కు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు త్వరలోనే రైతుల కష్టాలు నెరవేరేందుకు తాసిల్దారు త్వరగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వార్డ్ సభ్యులు గొర్ల శ్రీనివాస్, రాపెల్లి రాజయ్య, మరియు ప్యాక్ డైరెక్టర్ చింతం స్వామి బుద్ధ రవి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం హర్షణీయం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు: అరకాల అజయ్ కుమార్..**



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 07 / అక్షరం న్యూస్ -:

మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని నియమించడం పట్ల హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండల మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపకులు అరకాల అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి కట్టుబడి పనిచేసే నాయకుడికి ఈ పదవి దక్కడం సమాజానికి గౌరవకారణమని పేర్కొన్నారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నాయకత్వంలో కార్పొరేషన్ ద్వారా పేద,బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని అరకాల అజయ్ కుమార్ అన్నారు.

## నేత్రదాత నీకు వందనం




ఓదెల/ పెద్దపల్లి మే 06

(అక్షరం న్యూస్) ఇద్దరి అందులకు నేత్రాలు దానం చేసిన ఓ నేత్రదాత నీకు వందనం నేత్రదాత సధృహంలో నేత్రదాతకు సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఇతర సభ్యులకు నేత్రదానం అవయవ దానం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేత్రదాత. గద్దె .లక్ష్మిసంస్మరణ సభను నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని నేత్రదాత కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఇద్దరి అందులకు తూర్పున ప్రసాదించ కలిగామని అన్నారు . అంతేకాకుండా నేత్రదాత గృహంలో సంస్మరణ సభ నిర్వహించి పలువురికి అవగాహన కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం అని దీని ద్వారా ప్రతి ఒక్కరికి నేత్రదానం శరీర అవయవ దానం చేయడం గురించి ప్రతి ఒక్కరికి తెలపడం కోసమే ఈ సంస్కరణ సభ పెట్టడం జరిగింది ని అన్నారు నేత్రదాత కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ జ్ఞాపికను ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ సభ్యులు జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి మెరుగు సారంగం క్యాతం మల్లేష్ జీడి నవీన్ బాలసాని సంతోష్ పరకాల తిరుపతి మరియు నేత్రదాత కుటుంబ కోడండ్లు..నాంసాని పోషాలు గౌరక్క .,రామచంద్రం రాజక్క ,. ఓదెలు కమల,.. రాయమల్లు రాజేశ్వరి.. కొమురయ్య లక్ష్మి .. కూతుర్లు. భాగ్య . రమేష్.చంద్రకళ.సూర్యకళ.మరియు మనుమలు మనుమరా0డ్లకు. జ్ఞాపికను అందజేసి

## ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



ఓదెల/ పెద్దపల్లి మే06(అక్షరం న్యూస్)

ఇంటి పర్మిషన్ కోసం ఫోన్ పే ద్వారా లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శి ఓదెల మండలంలోని. పో త్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న రామినేని కుమారస్వామి అనే కార్యదర్శి ఓ వ్యక్తి ఇంటి పర్మిషన్ కోసం గత రెండు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్నాడని 20వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో 15 వేల రూపాయలు క్యాష్ రూపంలో ఇవ్వడం జరిగిందని 5 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించామని దీనిపై బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించగా గురువారం ఏసీబీ అధికారులు గ్రామపంచాయతీలో సోదాలు నిర్వహించి. ఫోన్ పే ద్వారా ఐదు వేల రూపాయలు అందించినట్లు గుర్తించామని పై అధికారుల ఆదేశాలతో కార్యదర్శిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఏసిపి అధికారి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సీపీఐ పార్టీ సంగారెడ్డి జిల్లాకార్యదర్శి సయ్యద్ జలాలొద్దీన్

సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్ /మే 7/అక్షరం న్యూస్ :సీపీఐ పార్టీ సంగారెడ్డి జి ల్లా సహాకార్యదర్శి ఆనంద్ సోదరుడు సు ధాకర్ వివాహ కార్యక్రమం నారాయణఖేడ్ లోనీ హెచ్. ఆర్ ప్యాలెస్ పంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమానికిసీపీఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహా య కార్యదర్శి ఆనంద్ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించిన సీపీఐ పార్టీ సంగా రెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దీ న్.ఈ వివాహ కార్యక్రమంలో కమ్యూనిస్టు లీడర్ చిరంజీవి , సతీష్ లక్ష్మణ్ ఇసాక్ గణేష్ అశోక్ అంబెద్కర్ పూలే సంఘం అధ్యక్షులు నర్సింలు సత్తగామా సర్పంచ్ వెంకటేష్ లాయర్ జీవన్ కుమార్ తదితర బంధువులు, మిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించి అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలి పారు.



## అడిషనల్ కలెక్టర్ నగేష్ విస్తృత పర్యటన.. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలన



రాజన్న సిరిసిల్ల / ఇల్లంతకుంట / మే 7 /అక్షరం న్యూస్ :- మండలంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ గురువారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పెద్దలింగాపూర్, రామోజీ పేట, అనంతారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాలలో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం నమోదు, తూకం విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం చింతలకుంటపల్లి, తాళ్లపల్లి గ్రామాలలోని రైస్ మిల్లులను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. మిల్లుల్లో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, రవాణా ఏర్పాట్లు మరియు ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించారు. రైతుల ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, గ్రామ సర్పంచ్ మామిడి రాజు, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేరుకే కొనుగోలు కేంద్రాలా - ధాన్యం కొనుగోలు చేసేదేప్పుడు

- **ఫోటోలకు ఫోజులు తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్న బీజేపీ దళిత్ మోర్చా నాయకులు హరీష్.**



రాజన్న సిరిసిల్ల / ఇల్లంతకుంట / మే 7 / అక్షరం న్యూస్ :- ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 వైరా (అక్షరం న్యూస్)

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు 5 వ రోజు వైరా కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయ శాఖమరియ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల. సంతోష్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రగతి కార్యక్రమం ఓ అద్భుతమైన కార్యక్రమం అని సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఎంతోమంది ఈ కార్యక్రమానికి ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు అన్నారు. వ్యవసాయ శాఖ ఏ ఓ మంజూఖాన్ మాట్లాడుతూ డివిజన్ లో అత్యధికంగా పరికరాలు వైరా మండల రైతులకు అందించమని తెలియజేసారు. భవిష్యత్ లో మరింత వ్యవసాయ పనిముట్ల ను రైతులకు సబ్సిడీ లో అందజేస్తామని చెప్పారు.విద్యుత్ శాఖ ప్రజలకు మరింత చేరువై సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 99 రోజుల ప్రణాళికలో భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పిడి ఓ సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ వైరా నియోజకవర్గ టెక్నికల్ ఏవో అనిల్ కుమార్, వైరా మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, విద్యుత్ శాఖ వైరా ఏఇ పాలేటి సాయి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ పావని, వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, మెడ రాజేష్, పరిటాల వెంకట నర్సయ్య, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి వైరా మండల సర్పంచులు మరియు రైతులు వైశాఖ అధికారుల విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందుతుడిని అదుపులోకి తీసుకొన్న కొణిజర్ల పోలీసులు

**వైరా ఏసీపీ సారంగపాణి**

స్టాఫ్ రిపోర్టర్ మే 7( అక్షరం న్యూస్)

కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో అక్రమంగా ఐపీఎల్-2026 క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందుతుడిని కొణిజర్లపోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు.తనికెళ్ల గ్రామంలోని అమ్మ టిఫిన్ సెంటర్ వద్ద ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారన్నారు. ప్రధాన నిర్వాహకుడు గుగులోత్ వెంకటేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందుతుడు వద్ద నుండి రూ.3,000 నగదు, బెట్టింగ్‌కు సంబంధించిన 8 రాతపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. దర్యాప్తులో నిందితులు మొబైల్ ఫోన్ కాల్స్ ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడైందన్నారు. బెట్టింగ్‌లో పాల్గొన్న వారి నుండి డబ్బులు సేకరించి, మ్యాచ్‌లు పూర్తైన తర్వాత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని విజేతలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 103/2026 కింద తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- •నిధుల్లో అత్యధిక భాగం మారుమూల
- • ప్రాంతాలకే కేటాయిస్తా..
- •మధిర, బోనకల్ మండలాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన..
- •రూ.52లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

?మధిర/బోనకల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మధిర, బోనకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రూ.52లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు.

### ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తనకు కేటాయించే నిధుల్లో అత్యధిక భాగాన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తానని ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని, తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పర్యటన ఇలా..బోనకల్ మండలంలోని తూటికుంట్ల గ్రామంలో రూ.5 లక్షలతో రెండు సిసి రోడ్లకు, చిరునోములలో రూ.4.50 లక్షలు, పెద్ద బీరవల్లిలో 4 లక్షలు, చిన్నబీరవల్లిలో 4.50 లక్షలు మరియు రాపల్లిలో రూ.4 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ముష్టికుంటలో రూ.5 లక్షలు, బోనకల్ మండల కేంద్రంలో రూ.5 లక్షలతో పూర్తయిన రోడ్లను ఆయన ప్రారంభించారు. మధిర మండలంలో మధ్యాహ్నం అనంతరం మధిర మండలంలో పర్యటించి వంగవీడులో రూ.5 లక్షలు, నిధనపురంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించగా, సిరిపురంలో రూ.5 లక్షలు మరియు రాయపట్నంలో 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు మొత్తం 12 ప్రాంతాల్లో సుమారు రూ. 52 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పల్లెల్లో ప్రగతి పరుగులకు బాటలు వేశారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు తాళ్లూరి లక్ష్మీ నరసయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, అనుమోలు చంద్రకళ, బానోత్ జ్యోతి, చింతలచెరువు కోటేశ్వరావు, తాళ్లూరి వెంకట్రావమ్మ, నాయకులు సాదినేని రాంబాబు, కన్నేటి సురేష్, బోయినపల్లి మురళి, నరసయ్య శాస్త్రి, సైదా నాయక్, బండి వెంకట్రావ్, గొడుగు కృష్ణ, కొరివి సురేష్, చింతపట్ల నరేష్, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరావు, నవోత్తమ రెడ్డి, కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సోదరులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలి





- •సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్
- •ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే7తల్లాడ (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం సహకార శాఖ వ్యవసాయ శాఖ మరియు విద్యుత్ శాఖ ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం వ్యవసాయ యాంత్రికరణ ప్రారంభోత్సవం కార్యక్రమం తల్లాడ మండలం పిఏ సిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

గంగాదేవి పాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతు సోదరులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని రసాయనాయలు ఎక్కువ వాడటం వలన భూమి సారం తగ్గిపోయి పంట దిగుబడి కూడా తక్కువ వస్తుందని రైతు సోదరులందరూ వరి కొయ్యలని కాల్చడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని రైతు సోదరులందరూ వ్యవసాయ అధికారులు చెప్పినట్టు తగు పద్ధతులు పాటించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రైతును రాజు చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం మని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కల్టివేటర్లు మరియు డ్రోన్లు ఇచ్చినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ .ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదగా రైతు సోదరులకు కల్టివేటర్లు మరియు డ్రోన్లను అందించారు. వ్యవసాయ పద్ధతుల్లో రైతు సోదరులకు ఎలాంటి సందేహాలు ఉన్న రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులను కలిస్తే తగు సూచనలు సలహాలు ఇస్తారని రైతులకు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తల్లాడ మండల సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, ఉన్నతాధికారులు మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- •ఎల్-3 దరఖాస్తుల పరిశీలనలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి..
- •నిర్మాణంలో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్లపై సమగ్ర నివేదిక సమర్పించాలి..
- •2బిహెచ్‌కే, ప్రజా దర్బార్, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 (అక్షరం న్యూస్)

2 బిహెచ్‌కే గృహాలు, ప్రజా దర్బార్ వినతులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలిసి 2బిహెచ్‌కే గృహాలు, ప్రజా దర్బార్ దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల అంశాలపై సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొదటి 7 క్లస్టర్లలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులలో 78 దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు అందలేదని, తదుపరి సమావేశం నాటికి వాటి పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.7 క్లస్టర్లలోని ఎల్-3 దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి, అర్హులుగా గుర్తించిన వారిని ఎల్-1 కేటగిరీకి మార్చాలని సూచించారు. ఎల్-3 వెరిఫికేషన్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఒకే ఇంట్లో బహుళ కుటుంబాలు నివసిస్తూ బీపీఎల్ అర్హత కలిగి ఉంటే కొత్త ఇళ్ల మంజూరుకు అర్హులుగా పరిగణించాలని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 6,107డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తయ్యాయని, 655 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 467 ఇళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రారంభం కాని ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులను ఎంపిక చేసి 6,094 మందికి ఇళ్లను అప్పగించినట్లు వెల్లడించారు.భూమిలేని పేద లబ్ధిదారులకు నిర్మాణంలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులపై ఎంత మొత్తం మంజూరైందో, ఇప్పటి వరకు ఎంత వ్యయం జరిగిందో, జీ ప్లస్ వన్ తరహా ఇళ్లు ఎన్ని ఉన్నాయో, వ్యక్తిగత ఇళ్లు ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత ఇళ్లను నేరుగా లబ్ధిదారులకు అప్పగిస్తే, వారు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద మిగిలిన నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జీ ప్లస్ వన్ నిర్మాణాలను పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందా లేదా అన్న వివరాలు కూడా నివేదికలో పొందుపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ శ్రీనివాస్, ఈడీఎం దుర్గాప్రసాద్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ జాహేదా, సీఎల్‌టీసీ బి. లావణ్య, కె. రాహుల్, డీఈ జాగారం, ఏఈలు స్నేహ, యాకేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీపనులకూలీలసంఖ్యపెంచాలి

**ఎల్లారెడ్డి ఎంపీడీవో: తాహెరా బేగం**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 7/అక్షరం న్యూస్: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యనుపెంచాలని ఎంపీడీవో తాహీరా బేగం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోఉపాధి హామీ కూలీల సంఖ్య పెంపు, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల వేగవంతంపైసమీక్షసమావేశంనిర్వహించారు. సమావేశానికి మండల కేంద్రంలోని ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యద ర్శిలు హాజరయ్యారు.స్థానికఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జిల్లాకలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఆదేశాల మేరకు సెల్ఫ్ ఇన్స్యూమరేషన్ పై సర్పంచులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో తాహీర బేగం మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన లబ్ధిదారులకు వెంటనే గృహప్రవేశాలు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్, ఏపీ ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 7 వైరా (అక్షరం న్యూస్)

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు 5 వ రోజు వైరా కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయ శాఖమరియ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల. సంతోష్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రగతి కార్యక్రమం ఓ అద్భుతమైన కార్యక్రమం అని సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని ఎంతోమంది ఈ కార్యక్రమానికి ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు అన్నారు. వ్యవసాయ శాఖ ఏ ఓ మంజూఖాన్ మాట్లాడుతూ డివిజన్ లో అత్యధికంగా పరికరాలు వైరా మండల రైతులకు అందించమని తెలియజేసారు. భవిష్యత్ లో మరింత వ్యవసాయ పనిముట్ల ను రైతులకు సబ్సిడీ లో అందజేస్తామని చెప్పారు.విద్యుత్ శాఖ ప్రజలకు మరింత చేరువై సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 99 రోజుల ప్రణాళికలో భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి ఓ సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ వైరా నియోజకవర్గ టెక్నికల్ ఏవో అనిల్ కుమార్, వైరా మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, విద్యుత్ శాఖ వైరా ఏఇ పాలేటి సాయి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ పావని, వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, మెద రాజేష్, పరిటాల వెంకట నర్సయ్య, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి వైరా మండల సర్పంచులు మరియు రైతులు వైశాఖ అధికారుల విద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌లో సత్తా చాటుతున్న తెలుగు కుర్రాడు

### గేమ్ చేంజర్ నితీశ్..

### సన్‌రైజర్స్ విజయాల్లో కీలక పాత్ర

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తోంది. రాజస్థాన్ రాయల్స్‌ను రెండుసార్లు ఓడించి.. జోరు మీదున్న పంజాబ్ కింగ్స్ పని పట్టి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. విధ్వంసకర బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్ (494 పరుగులు), అభిషేక్ శర్మ (475) బ్యాట్‌తో దంచుతుండగా.. పేసర్ ఈషాన్ మలింగ (16 వికెట్లు) బంతితో అదరగొడుతున్నాడు. అయితే, వీళ్లందరికంటే సన్‌రైజర్స్ విజయాల్లో ఓ అదృశ్య శక్తి కీలక పాత్ర పోషిస్తున్నది.ఆ శక్తి మరెవరో కాదు తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి. అటు బ్యాటు, ఇటు బంతితో రాణిస్తూ.. రెండు విభాగాలకు బలం తీసుకొస్తున్న నితీశ్ ఆల్‌రౌండర్ పదానికి అసలైన అర్థం చెబుతున్నాడు. హేమాహేమీలు ఉన్న ఈ జట్టులో నితీశ్ ఓ గేమ్ చేంజర్‌గా మారి జట్టును విజయ తీరాల వైపు నడిపిస్తున్నాడు. ఐపీఎల్‌లో ప్రవేశపెట్టిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన వల్ల ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత తగ్గిపోతుందనే వాదనలు ఉన్నా, నితీశ్ వాటిని పటాపంచలు చేస్తున్నాడు. సన్‌రైజర్స్ ఈ ఏడాది టైటిల్ వేటలో ఉండాలంటే అతను అందించే ఈ ఆల్‌రౌండ్ ప్రదర్శనే అత్యంత కీలకం కానుంది.

### రెండు విభాగాల మధ్య వారధిలా..

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ టాప్ ఆర్డర్ బ్యాటర్లు అభిషేక్ ?మ, హెడ్, ఇషాన్, క్లాసెన్ అద్భుతంగా రాణిస్తూ ఏకంగా 1739 పరుగులు రాబట్టారు. బౌలింగ్‌లోనూ ఈషాన్ మలింగ, సాకిబ్ హుస్సేన్ (10 వికెట్లు) ప్రత్యర్థులను వణికిస్తున్నారు. అయితే, రెండు విభాగల మధ్య వారధిలా నిలుస్తూ నితీశ్ చేస్తున్న ప్రదర్శన జట్టుకు ఊపిరిగా మారింది. బ్యాటింగ్‌లో 166.91 స్ట్రయిక్ రేట్‌తో ఇప్పటివరకు 222 పరుగులు




సాధించిన అతను బ్యాటర్ల స్వర్గధామం లాంటి పిచ్‌లపై సైతం 10.39 ఎకానమీతో 7 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ తుది జట్టును పరిపూర్ణం చేయడంలో నితీశ్ పాత్ర ఎంత విలువైనదో చెప్పేందుకు ఆదివారం సొంతగడ్డపై కోల్‌కతాతో మ్యాచే ఉదాహరణ.

అనారోగ్యం కారణంగా నితీశ్ దూరం అవ్వడంతో ఆ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఒక ఫినిషర్‌ను మాత్రమే కాకుండా, మిడిల్ ఓవర్లలో పట్టు బిగించే బౌలర్‌ను కూడా కోల్పోయి ఓడిపోయింది. అయితే మూడు రోజులు తిరిగే సరికి పంజాబ్ కింగ్స్‌తో పోరుకు నితీశ్ అందుబాటులోకి రావడంతోనే ఆరెంజ్ ఆర్మీ శిబిరంలో పాత ఉత్సాహం ఉట్టిపడింది. తను తిరిగి రాగానే పక్కాగా కుదిరిన జట్టు కూర్పు విజయానికి బాటలు వేసింది. ఆ మ్యాచ్‌లో నితీశ్ కేవలం 13 బంతుల్లోనే 29 పరుగులు పిండుకుని జట్టుకు భారీ స్కోరు అందించాడు. ఆపై బౌలింగ్‌లోనూ చెలరేగి ప్రమాదకరమైన ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను పెవిలియన్‌కు పంపాడు. కేవలం 2 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి కీలక వికెట్ తీయడం అతని పరిణతికి నిదర్శనం.

### ఇన్‌స్టాగ్రామ్ పాఠం.. బౌలింగ్‌లో పెంచిన వేగం

నితీశ్ ప్రయాణంలో ఒక ఆసక్తికరమైన మలుపు ఉంది.ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో మాజీ కౌంటీ క్రికెటర్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ సెఫాన్ జోన్స్ కోచింగ్ వీడియో చూసిన నితీశ్ నేరుగా అతనికి మెసేజ్ చేశాడు. గతంలో ఇషాంత్ శర్మతో పనిచేసిన అనుభవం జోన్స్‌కు ఉంది. వారం తిరగకముందే బెంగళూరు చేరుకున్న నితీశ్ జోన్స్ సూచనతో తన రన్-అప్ లోని లోపాలను సరిదిద్దుకున్నాడు. ఒకప్పుడు ఫైన్ లెగ్ వైపు వెళ్లే తన రన్-అప్‌ను బ్యాటర్ వైపు తిన్నగా ఉండేలా మార్చుకున్నాడు. కేవలం వారం రోజుల్లోనే తన బౌలింగ్ వేగాన్ని 10 కిలోమీటర్ల మేర పెంచుకుని 139 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరడం ప్రారంభించాడు. పవర్ ప్లేలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేసి ఫలితం రాబడుతున్నాడు. గత సీజన్‌లో 118గా ఉన్న స్ట్రయిక్ రేట్‌ను ఈ ఏడాది 167కు పెంచుకున్నాడు.

### విమర్శల నుంచి ప్రశంసల వైపు

నిజానికి ఎంసీజీలో ఆస్ట్రేలియాపై అద్భుత శతకంతో నితీశ్ కుమార్ ఒక్కసారిగా హీరో అయ్యాడు. కానీ, ఆ స్టార్‌డమ్ తర్వాత ఒక్కసారిగా పెరిగిన అంచనాలను నితీశ్ అందుకోలేదనే చెప్పాలి. నిరుడు ఐపీఎల్‌లో ఆకట్టుకోలేకపోయిన ఈ వైజాగ్ కుర్రాడు ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో నిరాశ పరిచాడు. ఆ తర్వాత నితీశ్‌ను అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ పూర్తిస్థాయిలో రాణించలేని 'బిట్స్ అండ్ పీసెస్' క్రికెటర్ అంటూ నెటిజన్లు ఎగతాళి చేశారు.

అయితే ఈ విమర్శలు పట్టించుకోని తెలుగు కుర్రాడు తన ఆటను మెరుగుపరుచుకోవడంపైనే దృష్టి పెట్టాడు. ఆ ఫలితాన్ని ప్రస్తుత ఐపీఎల్‌లో చూస్తున్నాం. 2027 ప్రపంచకప్ దృష్ట్యా భారత్‌కు ఒక పటిష్టమైన సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అవసరం ఉంది.

# క్లారిటీ లేకుంటే టాప్ ప్లేయర్స్ ఉన్నా వేస్ట్: రిషభ్ పంత్




క్లారిటీ లేకుండా క్రికెట్‌లో రాణించడం కష్టమని లక్నో సూపర్ జెయింట్స్(రూ+) కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. స్పష్టత లేనప్పుడు జట్టులో ఎంత పెద్ద ప్లేయర్లు ఉన్నా వృథానేనని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన రిషభ్ పంత్.. తమ జట్టును గాయాల బెడద వేధిస్తోందని తెలిపాడు. దాంతో తుది జట్టులో పలు మార్పులు చేశామని వెల్లడించాడు. 'మా జట్టులో కొందరు ఆటగాళ్లకు గాయాలయ్యాయి. అందుకే ఇంగ్లిస్ స్థానంలో అర్షిన్ కుల్కర్ణి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లిస్‌కు స్వల్ప గాయమైంది. మోహ్సిన్‌కు కూడా చిన్న గాయమైంది. దాంతో మణిమారన్ సిద్ధార్థ్ స్థానంలో షాబాజ్ అహ్మద్ బరిలోకి దిగాడు. మేం మరింత క్లారిటీతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. మేమంతా అగ్రశ్రేణి ఆటగాళ్లమని మాకు తెలుసు. కానీ కొన్నిసార్లు క్రికెట్‌లో స్పష్టత లోపించినప్పుడు ఇలా పరాజయాలు ఎదురవుతుంటాయి. కాబట్టి చాలా వరకు మేం స్పష్టత గురించి మాట్లాడుకుంటున్నాం. బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. కాబట్టి వీటిని పరిష్కరించి వచ్చే సీజన్ నాటికి సిద్ధమవుతామని ఆశిస్తున్నాం. టీ20 క్రికెట్‌లో స్థిరమైన వాతావరణం ఉండటం చాలా అవసరం. కానీ అదే సమయంలో మార్పులు అవసరమైనప్పుడు ఆ మార్పులు చేయగలగాలి. ఎందుకంటే ప్రతిసారీ ఒకే పని చేయడం వల్ల ఒకే రకమైన ఫలితం రాకపోవచ్చు. కాబట్టి కొన్నిసార్లు కొత్తగా ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రస్తుతం మేం ఉన్న స్థితిలో ప్రయోగాలు చేయడం తప్పేం కాదు. ఇది 180-190 స్కోరు వచ్చే వికెట్‌లా కనిపిస్తోంది. గతంలో జరిగిన చాలా మ్యాచ్‌ల కంటే ఇది మెరుగైన వికెట్.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. 'చిన్నస్వామి స్టేడియం తరహాలో ప్రేక్షకుల గోల లేకపోయినా.. ఇప్పటికీ సందడిగానే ఉంది. ఇది గట్టి ఉపరితలం అని నేను భావిస్తున్నా. ఇది నల్ల రేగడి నేల పిచ్. పైగా ఇక్కడ గత 4-5 మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. మేం ప్రత్యర్థిని వీలైనంత తక్కువ స్కోరుకు పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాం.గత మ్యాచ్ తర్వాత మాకు సుదీర్ఘ విరామం లభించింది. అందరూ మంచి మానసిక స్థితిలో కనిపిస్తున్నారు. ఆరు ఏడు రోజుల కష్టపడి చేసిన శిక్షణ తర్వాత మేం మళ్లీ కలిశాం. నేను చెప్పినట్లుగా.. టోర్నీ ఆసాంతం అందరూ బాగా రాణిస్తున్నారు. మేం ఈ గేమ్ కోసం ఎదురుచూస్తున్నాం. మేం పాత జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

# ప్రతి సిక్సర్‌కు 6 ఇళ్లకు విద్యుత్!

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంటోంది. మే 9న జైపూర్లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగనున్న మ్యాచ్‌ను 'పింక్ ప్రామిస్ మ్యాచ్'గా రాజస్థాన్ రాయల్స్ ప్రకటించింది. ఆ జట్టు వరుసగా మూడో ఏడాది 'పింక్ ప్రామిస్ మ్యాచ్'ను నిర్వహిస్తోంది. మహిళల నేతృత్వంలోని సమూల మార్పును ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా మే 9న జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ ప్లేయర్లు తమ సాధారణ జెర్సీకి బదులుగా పూర్తి గులాబీ రంగు జెర్సీని ధరించి మైదానంలోకి దిగనున్నారు. "ఔరత్ హై తో భారత్ హై" (మహిళ ఉంటేనే భారత్ ఉంది) అనే నినాదంతో ఈ కార్యక్రమం సాగుతోంది. ఈ సీజన్ కోసం రూపొందించిన పింక్ జెర్సీకి ఓ ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన డిజైన్ పోటీలో నాసిక్‌కు చెందిన 19 ఏళ్ల సమీక్ష రామేశ్వర్ ముండాడ రూపొందించిన డిజైన్‌ను ఎంపిక చేశారు. ఈ జెర్సీపై ఉన్న అలల వంటి ఆకృతి.. మార్పు అనేది ఓ వ్యక్తితో మొదలై కుటుంబం, సమాజం అంతటా ఎలా విస్తరిస్తుందో సూచిస్తుంది. అలాగే రాయల్ రాజస్థాన్ ఫౌండేషన్ మద్దతు పొందుతున్న మహిళల పేర్లను కూడా ఈ జెర్సీపై ముద్రించడం విశేషం.ఈ చొరవలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే,, గ్రౌండ్‌లో ప్లేయర్లు ప్రదర్శించే ప్రతిభ నేరుగా సామాజిక మార్పుకు తోడ్పడుతుంది. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్లు బాదే ప్రతి సిక్సర్‌కు ప్రతిఫలంగా ఆరు ఇళ్లకు సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని రాజస్థాన్ రాయల్స్ కల్పిస్తుంది. గత రెండేళ్లలో ఈ కార్యక్రమం ద్వారా సుమారు 780 ఇళ్లకు సోలార్ పవర్ అందించారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో మరిన్ని గ్రామాల్లో వెలుగులు నింపాలని జట్టు లక్ష్యంగా పెట్టుకుంది.రాజస్థాన్ రాయల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలోక్ చిత్రే మాట్లాడుతూ.. పింక్ ప్రామిస్ అనేది కేవలం ఓ మ్యాచ్ మాత్రమే కాదని, అది ఒక ఉద్యమమని పేర్కొన్నారు. కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా సమాజంలో మహిళల స్థాయిని పెంచడం, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడం తమ బాధ్యతని ఆయన అన్నారు. సంభార్ ప్రాంతంలోని మహిళలకు సోలార్ మౌలిక సదుపాయాల నిర్వహణలో శిక్షణ ఇచ్చి, వారిని స్వావలంబన దిశగా ఈ ప్రాజెక్ట్ నడిపిస్తోంది.

## అమన్‌ప్రీత్ గిల్ మృతి..



భారత క్రికెట్ రంగంలో తీవ్ర విషాదం నెలకొంది. భారత అండర్ 19 జట్టు మాజీ ఆటగాడు, మీడియం పేసర్ అమన్‌ప్రీత్ సింగ్ గిల్ (36) బుధవారం చండీగఢ్‌లో కన్నుమూశారు. ఇంత చిన్న వయసులో ఆయన మరణించడం క్రీడలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అమన్ ప్రీత్ సింగ్ గిల్ తన కెరీర్ ఆరంభంలో భారత స్టార్ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నారు. 2007లో విరాట్ కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా అండర్-19లో సభ్యుడిగా ఉండేవాడు. రవీంద్ర జడేజా, మనీష్ పాండే వంటి వారితో కలిసి ఆయన ఆడారు. దేశవాళి క్రికెట్లో పంజాబ్ జట్టు తరుపున ఆడుతున్న సమయంలో దిగ్గజా ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ తో కలిసి డ్రెస్సింగ్ రూమ్ ను అమన్ ప్రీత్ సింగ్ పంచుకున్నారు. అమన్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ స్థాయికి చేరుకోకపోయినా, దేశవాళీ క్రికెట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమన్ ప్రీత్ సింగ్ చేసేవాళ్ల క్రికెట్లో పంజాబ్ జట్టు తరఫున 2006 నుంచి 2008 మధ్యలో ఆరు ఫస్ట్ క్లాస్ మ్యాచ్లు ఆడి 11 వికెట్లను పడగొట్టారు. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్లో అప్పటి కింగ్స్ 11 పంజాబ్.. ప్రస్తుత పంజాబ్ కింగ్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నారు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ లో సీనియర్ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారు. అమన్ ప్రీత్ సింగ్ గిల్ మరణం వార్త తెలియగానే విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తమ సంతాపాన్ని ప్రకటించారు. "పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (రాజూ) అమన్ ప్రీత్ మరణాన్ని ధ్రువీకరిస్తూ తాజాగా ఒక లేక విడుదల చేసింది. పంజాబ్ క్రికెట్ ఆటగాడిగా, సెలక్టర్‌గా అమన్ ప్రీత్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి. ఆయన అంకితభావం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొంది.

## తండ్రైన సూర్యకుమార్ యాదవ్




భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ దంపతులు శుభవార్త చెప్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్‌కు చెందిన ఈ స్టార్ బ్యాటర్ తుదిజట్టు నుంచి పక్కకి తప్పుకోవడం పట్ల పెద్ద చర్చ జరిగింది. ఈ క్రమంలో ఆయన భార్య దేవిషా శెట్టిలకు పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ముంబై ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. తన కుటుంబ అవసరాల కోసం సూర్యకుమార్ రాబోయే మ్యాచ్ నుంచి వైదొలగినట్లు తెలియడంతో ఫ్యాన్స్‌కు క్లారిటీ వచ్చింది. సూర్యకుమార్ కెరీర్ పరంగా చెప్పాలంటే 2026 ఎంతో గొప్పగా సాగింది. ఆయన కెప్టెన్సీలో టీమ్‌ఇండియా జట్టు టీ20 ప్రపంచకప్ లో విజేతగా నిలవగా.. ఇప్పుడు ఆయన భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆనందం రెట్టింపు అయ్యింది. మరోవైపు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సూర్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసులో అతికష్టం మీద సాగుతోంది. 10 మ్యాచ్‌ల తర్వాత కేవలం ఆరు పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ముంబై ఇండియన్స్ నిలిచింది. ఈ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరాలంటే ఆడే ఇకపై లీగ్‌లో ఆడాల్సిన ప్రతి మ్యాచ్ తప్పక గెలవడంతో పాటు నెట్ రన్‌రేట్ కూడా మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉంది.అతని వ్యక్తిగత ఫామ్ ఏమాత్రం సంతృప్తికరంగా లేనప్పటికీ.. ఈ ఆటగాడికి 2026 ఏడాది అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఎందుకంటే, దాదాపు రెండు నెలల క్రితం మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి, అతను కెప్టెన్‌గా వ్యవహరించి భారత్‌కు 2026 టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను అందించాడు. ఐపీఎల్ 2026లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సూర్యకుమార్ ఆశిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన 10 మ్యాచ్‌లలో అతను 19.50 సగటుతో, 145.52 స్ట్రైక్ రేట్‌తో కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆరోగ్య సమస్యల కారణంగా రెండు మ్యాచ్‌లకు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరమవ్వగా.. ఇప్పుడు సూర్య కుమార్ యాదవ్ కూడా ఆర్సీబీతో మ్యాచ్‌లో తప్పుకోవడంతో జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రా లేదా రోహిత్ శర్మ కెప్టెన్సీ వ్యవహరించే అవకాశం ఉంది.

## ఆర్సీబీతో మ్యాచ్‌కు ఇద్దరు స్టార్ ఆటగాళ్లు దూరం!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరగబోయే తదుపరి మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఇప్పటికే గత మ్యాచ్‌కు కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరంగా ఉండగా.. ఇప్పుడు ఆర్సీబీతో మ్యాచ్‌కు మరో స్టార్ ఆటగాడు దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. బెంగళూరు, ముంబై మధ్య ఈ ఆదివారం మ్యాచ్ జరగనుంది.

# ధాన్యం కొనుగోళ్లలో దబాయింపులు !



హైదరాబాద్,మే7 ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షాం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్లపాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్‌రులు, అధికారులు పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలమీదే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆర్‌ఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతు న్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటలు బాగానే పండుతున్నాయి. గోదాముల్లో ఫుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరిస్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

## గోధుమ ధరల పతనం

### పిండి ధరలు మాత్రం పైపైకి...



న్యూఢిల్లీ,మే7 గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్‌పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. అయితే ఈ మద్దతు అనేది రాష్ట్రాలన్నింటిలో ఒకేలా ఉండదు. ఫలితంగా అన్నదాతలు తమ పంటను తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ధరలు తగ్గినా వినియోగదారునికి కలిగే ప్రయోజనం స్వల్పమే. సేకరణ బలహీనంగా ఉన్నప్పుడు రైతులు అయిన

కాడికి తమ పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో రొ÷-టటెల తయారీకి ఉపయోగించే గోధుమ పిండి కోసం వినియోగదారులు గరిష్ట ధరలు చెల్లిస్తూనే ఉన్నారు.

## కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పరిశీలకులు

### ముఖ్యమంత్రి అభ్యర్థిపై తర్జనభర్జనలు

తిరువనంతపురం,మే7 కేరళంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫలితాలు వెలువడి మూడు రోజులు గడిచినప్పటికీ.. సిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై స్పష్టత వెలువడలేదు. 140 మంది సభ్యులున్న కేరళం అసెంబ్లీలో యుడిఎఫ్ 102 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ 63 స్థానాలను గెలుచుకోగా, దాని మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) 22 స్థానాల్లో విజయం సాధించింది. కేరళం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో తన మొదటి శాసనసభ పక్ష సమావేశాన్ని తిరువనంతపురంలో గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వి.డి. సతీసన్, కె. సురేష్, దీప్‌దాస్ మున్షీ సహా పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులైన ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్‌లను కలిసేందుకు తిరువనంతపురంలోని తాజ్ హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి కె.సురేష్ మీడియాతో మాట్లాడారు. ఈ చర్చలు కాంగ్రెస్ హైకమాండ్ పక్రియలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా, రాకపోయినా సిఎల్ పి నేతను ఎంపికే చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులను పంపుతుందని అన్నారు. ఇదే పక్రియ కేరళలోనూ చేపట్టనున్నారని అన్నారు. హైకమాండ్ ఇద్దరు అత్యంత సీనియర్ నాయకులను, వర్కింగ్ కమిటీ సభ్యులను పరిశీలకులుగా నియమించిందని అ న్నారు. గతంలో కేరళ బాధ్యతలు చేపట్టిన, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉన్న సీనియర్ నేత ముకుల్ వాస్నిక్, ప్రస్తుతం ఏఐసీసీ కోశాధికారిగా ఉన్న అజయ్ మాకెన్లను పరిశీలకులుగా నియమించిందని అన్నారు. వారు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నారని అన్నారు. చర్చల అనంతరం హైకమాండ్‌కు ఒక నివేదికను పంపనున్నాని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా, హైకమాండ్ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత, ముఖ్యమంత్రి అభ్యర్థిపై తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

## 12న అసోంలో ప్రభుత్వ ఏర్పాటు

గౌహతి,మే7 అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతోపాటు, పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత ముఖ్యమంత్రలు, డిప్యూటీ సిఎంలు హాజరుకానున్నారు. గౌహతిలోని ఖానాపారాలోని వెటర్నరీ ఫీల్డ్ అంటే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. కాగా, సిఎంగా మూడోసారి హిమంతబిశ్వ శర్మ ప్రయాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రం నుంచి పరిశీలకుడిగా జెపి నడ్డాను బిజెపి అధిష్టానం నియమించింది. ఇప్పటికే హిమంతబిశ్వశర్మ తన సిఎం పదవికి రాజీనామా చేశారు.

## చేపలవేటపై నిషేధంతో కొండెక్కిన ధరలు



చెన్నై,మే7 తమిళనాడు రాయపురం నియోజకవర్గంలోని కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌లో చేపల ధరలు రెండింతలు పెరగడంపై మాంసాహారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం చేపల వేట నిషేధం అమల్లో ఉన్నందు వల్ల సముద్ర గర్భంలోకి చేపల వేటకు మర పడవలు వెళ్లలేని పరిస్థితి. దీంతో రాయపురం, కాశిమేడు, పట్టిణంబాక్కం, కోవలం, నాగపట్టిణం, నాగూర్, పుదుకోట, రామనాథపురం, రామేశ్వరం తదితర సముద్రతీర జిల్లాల్లో వేల సంఖ్యలో మరపడవలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఇంధనంతో పనిచేయని చిన్న నాటు పడవలు, ఫైబర్ బోట్లలో చేపల వేటలో పాల్గొనేందుకు అనుమతించారు. ఈ పడవల్లో సముద్రంలోకి వెళుతున్న మత్స్యకారులు తమ వలల్లో చిక్కిన చేపలు, రొయ్యలు, పీతలతో తీరానికి చేరుకుని వేలం ద్వారా విక్రయిస్తున్నారు. దీంతో చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతుంటాయి. సముద్రంలోకి వెళ్లి కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో చేపలతో జాలర్లు తిరిగొచ్చారు. కిలో వంజరం రూ.1,500, బ్లాక్‌వవ్వాల్ రూ.1,200, వైట్‌వవ్వాల్ రూ.1,600, ఐవ్‌వవ్వాల్ రూ.1,900, పారై రూ.700, సంకర రూ.700, పీతలు రూ.600, రొయ్యలు రూ.500, టైగర్ రొయ్యలు రూ.1,400కు విక్రయించారు.

## పిఠాపురం టిడిపిలో మార్పులు

### టిడిపి ఇన్‌ఛార్జ్‌గా వర్మకు ఉద్వాసన

అమరావతి,మే7 పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో ఆ పార్టీ హై కమాండ్ మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది. ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలురకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. చివరగా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని అన్నారు. మంత్రి నారా లోకేశ్ తనతో మాట్లాడిన తర్వాతే పిఠాపురం టీడీపీలో నూతన కమిటీ ఏర్పాటును నిర్ణయించారని తెలిపారు. టీడీపీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చేస్తారని.. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను పూర్తిగా సహకరిస్తానని వర్మ స్పష్టం చేశారు.

## పంజాబ్‌లో ఇడి సోదాలు

### కిందకు విసిరేసిన రెండు నోట్ల కట్టల బ్యాగులు

### కారులో వచ్చిన డ్రైవర్ వాటితో పరార్

చండీఘడ్,మే7 పంజాబ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో.. రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను కిందకు విసిరేశారు. ఆ తర్వాత ఓ వాహనంలో అక్కడికి వచ్చిన డ్రైవర్ ఆ బ్యాగులు తీసుకుని పరారయ్యాడు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశం అయింది. గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లో భూవినియోగ అనుమతుల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నితిన్ గోహల్‌కు, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు ఓఎస్డీగా ఉన్న రజబీర్ ఘుమాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి పంజాబ్, చండీగఢ్ లలోని పలువురు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన భవనాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు గురువారం సోదాలు చేశారు. ఈ క్రమంలోనే మొహాలీలోని ఖరార్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లోకి అధికారులు చేరుకోగానే.. అక్కడినుంచి రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను ఎవరో కిందకి విసిరేశారు. అదే సమయంలో ఓ వాహనంపై వచ్చిన డ్రైవర్ వాటిని తీసుకొని అక్కడినుంచి పరారయ్యాడు. నోట్ల కట్టలతో ఉన్న బ్యాగు దృశ్యాలను ఎవరో సోషల్ మీడియాలో షేర్ చేయగా.. తాజాగా అది వైరల్ అవుతోంది. అయితే ఈ ఘటనను ఈడీ అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు.


## కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- ఎండోమెంట్ మంత్రిగా ఇలానేనా వ్యాఖ్యానించేది
- మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,మే7: జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం హైదరాబాద్ లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమిషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమిషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

### ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ



అమరావతి,మే7 తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

## పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

4న విడుదలకు రంగం సిద్ధం




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## అగధ టీజర్ విడుదల



కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ



తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ



టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ




హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొ÷-టటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అన్నది మిగిలిన కథ.




## పోక్సో, అత్యాచార కేసుల బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి




సంగారెడ్డి జిల్లా /సంగారెడ్డి /మే 7/అక్షరం న్యూస్ :సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రంలో భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు నిర్వహించగా జిల్లా ఎస్పీ పరితోష్ పం కజ్ అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ నిర్భయ ఘటన అనంతరం వర్మ కమిటీ సిఫార్సుల మేరకు పోక్సో, అత్యా చార కేసుల బాధిత మహిళలు, బాలికల కు ఒకే వేదికపై మెడికల్, లీగల్, కౌన్సిలింగ్, పరిహారం వంటి సేవలు అందించేందుకు 2016లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించా రని తెలిపారు. గత పదేళ్లుగా భరోసా కేం ద్రం బాధితులకు ఫిర్యాదు నమోదు నుంచి కోర్టు తీర్పు వచ్చే వరకు అండగా నిలుస్తూ సేవలు అందిస్తోందన్నారు. శిక్షణ పొందిన భరోసా సిబ్బంది బాధితుల్లో ధైర్యం నింపు తూ సత్వర న్యాయం అందేలా పనిచేస్తు న్నారని కొనియాడారు.అదనపు ఎస్పీ చైత న్య రెడ్డి మాట్లాడుతూ పోక్సో, అత్యాచార కేసుల బాధితులు భయపడకుండా ముం దుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, సమాచా రం అందిన వెంటనే భరోసా సిబ్బంది అన్ని సేవలు అందిస్తారని తెలిపారు. మహిళల పై నేరాల నియంత్రణ కోసం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తున్నామని తెలిపారు.సంగారెడ్డి జి ల్లా భరోసా కేంద్రం ఇప్పటివరకు 688 పో క్సో కేసులు, 85 అత్యాచార కేసులు, 162 కిడ్నాప్ కేసులు కలిపి మొత్తం 935 కేసు ల్లో సేవలు అందించింది. అలాగే 175 అవ గాహన కార్యక్రమాలు, 249 హోమ్ విజి ట్స్, 531 వైద్య పరీక్షలు నిర్వహించగా, 46 8 మంది బాధితులకు రూ.1.83 కోట్లకు పై గా పరిహారం అందజేసింది. కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రా ము నాయుడు, ఎస్ఐ పూలబాయ్, భరో సా కోఆర్డినేటర్ దేవలక్ష్మి తదితరులు పా ల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిల విడుదలపై ఒత్తి డి తేవాలి

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: డాక్టర్ బాలు

ఎమ్మెల్సీ కోదండరాం కి విజ్ఞప్తి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 7/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెండిం గ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో అధ్యా పకులు కోర్సులు పూర్తి చేసుకున్న విద్యా ర్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజుబ కాయలు విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్ర భుత్వపై ఒత్తిడి తీసుకురావాలని టిఎన్ఎ స్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బా లు ఎమ్మెల్సీ కోదండరాం కు విజ్ఞప్తి చేశారు.మూడు సంవత్సరాలకు సంబంధించిన బ కాయిలు రాకపోవడంతో కళాశాలల యా జమాన్యాలు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నాయని ప్రతి నెల 600 కోట్ల రూ పాయలను విడుదల చేస్తానని చెప్పిన ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం1200 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి మి గిలిన పెండింగ్ బకాయిలను విడుదల చే యటం లేదని వాటిని వెంటనే విడుదల చే సి వివిధ రకాలైన కోర్సులను పూర్తి చేసుకు న్న విద్యార్థులకు అధ్యాపకులకు యాజ మాన్యాలకు న్యాయం చేయాలని ఈ విష యాన్ని వెంటనే సీఎం దృష్టికి తీసుకు వెళ్లా లని విజ్ఞప్తి చేశారు. ఇటీవలే ఎమ్మెల్సీగా ప్ర మాణస్వీకారం చేసినందున టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం నూతన కామారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా నియామకమైన కుంభాల లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609